




ఒంగోలు లాయర్‌పేటలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కిటకిటలాడిన ప్రజాప్రతినిధుల ఇళ్లు, కార్యాలయాలు

- తరలివచ్చిన కార్యకర్తలు, ఇతర వర్గాలు
- ఆలయాలు, మందిరాల్లో భక్తుల పూజలు, ప్రార్థనలు
- సందడిగా నూతన సంవత్సర వేడుకలు



ఒంగోలులో డ్రోన్‌లతో పోలీసుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

నూతనోత్సాహం



ఒంగోలులోని తన కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీ మాగుంట, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ సత్య, జనసేన జిల్లా అధ్యక్షుడు రియాజ్



టీడీపీ ఒంగోలు నియోజకవర్గ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, నగర అధ్యక్షుడు కొఠారి, ఇతర నేతలు



కనిగిరిలో ఎమ్మెల్యే ఉగ్రకు పూల మొక్కలు ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి, మనోహర్

ఒంగోలు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా సాగాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచే వివిధ వర్గాల ప్రజలు ప్రత్యేకించి యువత కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ కార్యక్రమాలు నిర్వహించింది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడిగా వేడుకలు జరిగాయి. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పతనమై కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది తొలి నూతన సంవత్సరం కావడంతో టీడీపీ శ్రేణులు, వారి మద్దతుదారులు మరింత ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. జిల్లావ్యాప్తంగా అధికారపార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకుల ఇళ్లు, కార్యాలయాలు కిటకిటలాడాయి. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి తన స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలోని ఇంటి వద్ద పార్టీశ్రేణుల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. కొండపి నియోజకవర్గంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు, అధికారులు, ఇతర వర్గాల వారు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో అక్కడ కోలాహలం నెలకొంది. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నివాసాలు, కార్యాలయాలు పార్టీశ్రేణులు, అభిమానులతో కిటకిటలాడాయి. టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యాలయంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, తన నివాసంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు వేడుకలు చేసుకున్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో నాయుడుపాలెం సమీపంలోని దామచర్ల కంపెనీ వద్ద, ఒంగోలు మంగమూరు రోడ్డులోని ప్రగతినగర్ సమీపంలో ఉన్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కనిగిరిలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరులో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వైపాలెంలో టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, దర్శిలో ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మిల నేతృత్వంలో వేడుకలు భారీగా జరిగాయి. వేలాదిమంది టీడీపీ శ్రేణులు, ఇతర వర్గాల వారు పాల్గొన్నారు. సంతపేటలోని క్యాంపు కార్యాలయంతోపాటు వైసీపీ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కేక్ కట్ చేశారు. వైసీపీ నేతల ఇళ్ల వద్ద ఆ సందడి కనిపించ లేదు. కాగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతితో కేంద్రప్రభుత్వం వారంరోజులు సంతాప దినాల నేపథ్యంలో ఉన్నతాధికారులు పరిమితంగా వేడుకల్లో భాగస్వాములయ్యారు. తెల్లవారుజాము నుంచి దేవాలయాలలో పూజలు, ఇతర మందిరాల్లో ప్రార్థనలు పెద్దఎత్తున నిర్వహించారు.



మంత్రి స్వామికి బొకే ఇచ్చి శుభాకాంక్షలు చెప్తున్న టీడీపీ కొండపి నియోజకవర్గ నాయకులు రామయ్య, శ్రీనివాసరావు, వసంతరాయుడు, కృష్ణారెడ్డి



ఒంగోలులోని ఎంపీ కార్యాలయం వద్ద నాట్యం చేస్తున్న బాలికలు

ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ

5,6 తేదీల్లో రాజీవ్ రంజన్‌మిశ్రా పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో చిన ఓబులేసు, వేదికపై సాంఘిక సంక్షేమశాఖాధికారి లక్ష్మానాయక్

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై అభిప్రాయ సేకరణ కోసం రాష్ట్రప్రభుత్వం నియమించిన విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్‌మిశ్రా ఏకసభ్య కమిషన్ ఈనెల 5,6 తేదీల్లో జిల్లాలో పర్యటించనుంది. ఈనేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టిసారించింది. అందులో భాగంగా బుధవారం ప్రకాశం భవన్‌లో జిల్లా రెవెన్యూ అధికారి బి.చినఓబులేషు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ఏకసభ్య కమిషన్ జిల్లా పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. బందోబస్తుతోపాటు వసతి కల్పించాలన్నారు. మిశ్రా పర్యటనకు సంబంధించి గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని షెడ్యూల్ కులాల ప్రజలు, ఉద్యోగులు, కులసంఘాల నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్ మాట్లాడుతూ 5వతేదీ ఉదయం పది గంటలకు జిల్లా అధికారులతో రాజీవ్ సమీక్షిస్తారని తెలిపారు. అనంతరం దళిత, ప్రజాసంఘాలు, ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారని తెలిపారు.

నేడు జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు



ఒంగోలు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు గురువారం స్థానిక పాత జిల్లాపరిషత్ సమావేశపు హాలులో నిర్వహిస్తున్నట్లు సీఈవో బి.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షత వహిస్తారన్నారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ, విద్య, వైద్య, ఐసీడీఎస్, సాంఘిక సంక్షేమ, ప్రణాళిక, ఆర్థిక, పనుల స్థాయి కమిటీ సమావేశాలు జరుగుతాయన్నారు. ఆయా శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో వారికి కేటాయించిన సమయాల్లో హాజరు కావాలని చిరంజీవి కోరారు.

పొగాకు బోర్డు ఇన్‌చార్జి ఆర్‌ఎంగా సుబ్బారావు

ఒంగోలు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పొగాకు బోర్డు దక్షిణాది ప్రాంతీయ (ఒంగోలు) ఇన్‌చార్జి రీజనల్ మేనేజర్‌గా బి.సుబ్బారావు నియమితులయ్యారు. ఇక్కడ రెగ్యులర్ ఆర్‌ఎంగా ఉన్న లక్ష్మణరావును కర్ణాటకలో పొగాకు కొనుగోళ్ల నేపథ్యంలో మూడు నెలల క్రితం మైసూరు ఇన్‌చార్జి ఆర్‌ఎంగా పంపించారు. ఆ స్థానంలో గుంటూరులోని బోర్డు ప్రధాన కార్యాలయంలో సీనియర్ మేనేజర్‌గా ఉన్న కృష్ణశ్రీకి ఒంగోలు ఆర్‌ఎం బాధ్యతలు అప్పగించారు. కృష్ణశ్రీ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. దీంతో ప్రస్తుతం గుంటూరులోని ప్రధాన కార్యాలయంలో ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేస్తున్న బి.సుబ్బారావుకు ఒంగోలు ఆర్‌ఎం ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఆయన కొద్దిరోజులు మాత్రమే ఈ బాధ్యతలలో ఉంటారని, ప్రస్తుతం మైసూర్ ఇన్‌చార్జి ఆర్‌ఎంగా ఉన్న లక్ష్మణరావు తిరిగి ఒంగోలు వస్తారని సమాచారం.

రేపు ఒంగోలులో బోర్డు ఆవిర్భావ సభ

భారత పొగాకు బోర్డు ఏర్పాటై 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈనెల 3న ఒంగోలులో ఆవిర్భావ సభ జరగనుంది. బోర్డు అధికారులు, వ్యాపార, రైతు ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పాల్గొననున్నారు. కాగా బోర్డు కార్యకలాపాలు 1975 జనవరి 1 నుంచి ప్రారంభమైన నేపథ్యంలో బుధవారం గుంటూరులోని ప్రధాన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. బోర్డు చైర్మన్, ఈడీ ఇతర పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో పొగాకు బోర్డు చట్టంలో మార్పులపై చర్చ జరిగినట్లు సమాచారం. జిల్లా నుంచి కూడా పలువురు రైతు ప్రతినిధులు ఈ సభకు హాజరయ్యారు.



ఇచ్చుట మద్యం నిషేధం

- తూర్పుకంభంపాడు, భట్లపల్లి గ్రామాలు ఆదర్శం
- దశాబ్దాలుగా మందు ముట్టని ప్రజలు
- తాగినా, అమ్మినా ఆరు నెలలు వెలి
- పూర్వకాలం నుంచి ఇదే కట్టుబాటు
- ఆ ఊళ్లలో 90 శాతంపైనే అక్షరాస్యత

7



మంత్రి స్వామికి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎంపీ మాగుంట తదితరులు



ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్



సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు చెబుతున్న మండవ జయంత్‌బాబు, మద్దిపాడు మండల నాయకులు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

అంబరాన్నంటిన సంబరాలు
పార్టీల కార్యాలయాల్లో శ్రేణుల సందడి
ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు చెప్పేందుకు పోటీపడిన నాయకులు
ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల ను ప్రజలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నుంచి మొదలైన వేడుకలు బుధవారం కూడా సాగాయి. ఈ సందర్భంగా పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2025 స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒంగోలు నగరం పూలు, పండ్లు, కేకులకు భారీ గిరాకీ ఏర్పడింది. పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు బారులు తీరారు. అలాగే కొత్త సంవత్సరం సందర్భంగా నగర ప్రజలు ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇచ్చారు. చర్చిలు, దేవాలయాలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. స్థానిక జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ డి.జాన్‌అగస్టీన్, పాస్టర్లు రెవరెండ్ కె.ప్రసాదరావు, టి.జాన్‌కెనడీ, పాస్టర్ ఆషేర్‌పాల్ వాక్యోపదేశం చేశారు. నాజరీన్ చర్చి, పెంతెకోస్తు ఇతర చర్చిలో ప్రార్థనలు జరిగాయి. అలాగే సంతపేట, లాయరుపేట సాయిబాబా గుడిలో, కొండమీద అమ్మవారి ఆలయం, శివాలయంలో, కామాక్షి దేవాయలంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

టీడీపీ కార్యాలయంలో..

స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు దామచర్లకు శుభాకాంక్షలు తెలపగా అనంతరం కేక్ కట్ చేశారు. ఇక భాగ్యనగర్‌లోని టీడీపీ ఒంగోలు పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఏపీ టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని బాలాజీ, కేక్ కట్ చేయగా, పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ గంగాడ సుజాత సంతపేటలోని తన నివాసంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఉద్యోగులు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు నివాసంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకోగా ఎమ్మెల్యే దామచర్ల హాజరై శుభాకాంక్షలు చెప్పారు. కార్పొరేషన్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, కార్పొరేటర్లు రాకతో సందడి నెలకొంది.

కోలాహలంగా మాగుంట కార్యాలయం

ఒంగోలు కలెక్టరేట్: స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో నూతన సంవత్సరవేడుకలు కోలాహలంగా జరిగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కట్ చేశారు. జిల్లా నలుమూలలనుంచి వచ్చిన కూటమి నాయకులు ప్రజానీకంపెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, ఆ పార్టీ నాయకుడు కంది రవిశంకర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యోగయ్యయాదవ్, నాయకులు మాగుంటను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. బెల్లం సత్యనారాయణ, తాతాప్రసాద్, కుప్పా రంగసాయి, అయినాబత్తిన ఘనశ్యాంలు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంపీ మాగుంట పాల్గొని కేక్ కట్ చేశారు. కండే శ్రీనివాసులు, చింతపల్లిగోపి, శ్రీపతి ప్రకాశంతో పాటు పలువురు అధికారులు, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని మాగుంటకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా మాగుంట కార్యాలయం వద్ద పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. దీంతో పలు కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో సందడి నెలకొంది. కాగా కలెక్టర్ తమీమ్ అన్సారియాను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ ఏఆర్.దామోదర్‌ను ఆయన కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

వైసీపీ కార్యాలయంలో..

స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జడీప చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబులు కట్ చేశారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, కాకు మాను రాజశేఖర్, కుప్పం ప్రసాద్, క్రాంతికుమార్, కసుకుర్తి ఆదెన్న, కఠారి శంకర్, బొట్లా సుబ్బారావు, శ్రీనివాసరావు, ఆళ్ళ రవీంద్రారెడ్డి, లంకపోతు అంజిరెడ్డి, చావలి శివ, వీఆర్‌సీ.రెడ్డి, దాసరి కరుణాకర్, కోడూరి కిషోర్, పెద్దిపోగు కోటేశ్వరరావు, వెన్నపూస వెంకటేశ్వరరెడ్డి, ఇమ్రాన్‌ఖాన్, ప్రవీణ్‌కుమార్, నాగూర్, కఠారి ప్రసాద్, ముల్లంగి రవీందారెడ్డి, రొండా అంజిరెడ్డి, పల్నాటి రవి, యరజర్ల రమేష్, మన్నే శ్రీనివాసరావు, చైతన్య పాల్గొన్నారు.



ఎస్పీ దామోదర్‌కు బొకే అందజేస్తున్న ఎంపీ మాగుంట



మారిటైం బోర్డు చైర్మన్ సత్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న పొన్నలూరు నాయకుడు సుధాకర్



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ, చుండూరి రవిబాబు

బ్రిలియంట్‌లో..



కేక్ కట్ చేస్తున్న న్యామతుల్లాబాషా

స్థానిక అంజయ్య రోడ్డులోని బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ షేక్ న్యామతుల్లా బాషా, ఎండీ తాహర్‌లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ న్యామతుల్లాబాషా మాట్లాడుతూ గత 30 ఏళ్ళుగా సంస్థను ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా 100మంది పేద విద్యార్థులకు ఉచితంగా జాబ్ ఓరియంటేడ్ కంప్యూటర్ శిక్షణను ఇస్తామని, ఈనెల 4వతేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సమన్వయకర్త కోటేశ్వరరావు, నాగార్జున, డైరెక్టర్ అఖిల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్విస్ కాలేజీలో..

ఒంగోలు విద్య: స్థానిక క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. రామానుజన్ సెమినార్ హాలులో క్విస్ విద్యాసంస్థల అధినేత సూర్యకళ్యాణ్‌చక్రవర్తి, ఆయన కుమార్తె శ్రీచరిత ముఖ్యఅతిథులుగా హాజరై కేక్‌ను కట్ చేశారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వైవీ.హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్ బాబు, ప్రిన్సిపాల్ కమలేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సూర్యకల్యాణ్‌చక్రవర్తి

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: నూతన సంవత్సర వేడుకలు మండల పరిధిలో బుధవారం ఘనంగా జరిగాయి. టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు కేక్ కట్ చేశారు. ఎంపీటీసీ దుర్గాభవాని, ముత్తనపల్లి రామలింగయ్య, దేవబత్తిన ప్రసాదరావు, పాటిబండ్ల అజయ్‌బాబు, చుండూరి రఘురాం, మండవ గోపీచంద్, ముళ్లూరి మురళి, మండవ శివానందరావు, కాకర్ల విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఇక ఒంగోలులో ఎమ్మెల్యే బీఎన్.విజయ్ కుమార్‌ను మండల టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దార్ సుజన్‌కుమార్, ఎంపీడీవో వి.జ్యోతి, పీహెచ్‌సీలో డాక్టర్ ఆనంద్ మోహన్‌ల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మండల టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వడ్డంపూడి శ్రీనివాసరావు, దుగ్గినేని నరసింహారావు, నల్లూరి శ్రీనివాసరావు, మందపల్లి శ్రీనివాసరావు, మోపర్తి లాల్‌బహదూర్, దాసరి అక్కయ్య, వెల్లంపల్లి రవిలు ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. మద్దిపాడులోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ రెబ్బవరపు అబ్రహం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాటిబండ్ల డేవిడ్, లాబాను పాల్గొన్నారు.

సంతనూతలపాడు మండలంలో..

సంతనూతలపాడు: మండలంలోని నూతనసంవత్సర వేడుకలు బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఒంగోలులోని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్‌ను కలిసి శుభాకాంక్షలను తెలిపారు. ఎస్సీ సెల్ సెక్రటరీ ఆర్.అంకారావు ఎ



ఎమ్మెల్యే బీఎన్‌ను సత్కరిస్తున్న అంకారావు

మ్మెల్యేను గజమాలతో సత్కరించారు. యూటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండలఅధ్యక్షులు ఎన్.శ్రీనివాసరావు, కార్యదర్శి కేవీ.నరసింహం, సభ్యులు బాపట్ల లక్ష్మీనారాయణ, శ్రీను, రామాంజనేయులు, చెన్నయ్య పాల్గొన్నారు. సంతనూతలపాడులోని టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ సత్యకు శుభాకాంక్షల వెల్లువ

కొండపి: కొండపి నియోజకవర్గంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి 12 గంటలకు ప్రజలు కేక్‌లు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అప్పటి నుంచి ప్రారంభమైన వేడుకలు బుధవారం అంతా కొనసాగాయి. పలుదేవాలయాలు, చర్చిలలో జరిగిన ప్రత్యేక పూజలు, ప్రార్థనల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్లముందు రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావులను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మంత్రిని కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి నేపథ్యంలో సంతాప దినాలు కొనసాగుతుండటంతో ఆర్భాటం లేకుండా నూతన సంవత్సర వేడుకలను అటు జిల్లా, ఇటు మండలాల స్థాయి అధికారులు నిరాడంబరంగా నిర్వహించారు.

తూర్పునాయుడుపాలెంలో..

టంగుటూరు: మండలంలోని తూర్పునాయుడుపాలెంలో బుధవారం కోలాహలం నెలకొంది. స్వగృహంలో ఉన్న మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఐవోసీ ఎదురు కార్యాలయంలో ఉన్న మారిటైం బోర్డు చైర్మన్ సత్యను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. మంత్రి ఇంటి ముందు వందలాది కార్లు బారులు తీరాయి. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు తెలుగుతమ్ముళ్లు పోటీపడ్డారు. సత్యను కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు, టీడీపీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

మర్రిపూడి నుంచి..



మంత్రిస్వామికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

మర్రిపూడి: టీడీపీ మండల నాయకులు పెద్దఎత్తున తూర్పునాయుడుపాలెం తరలివెళ్లి మంత్రి డాక్టర్ డోలా స్వామి, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఒంగోలు వెళ్లి ఇతర ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు చెప్పారు. వీరిలో నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, రేగుల వీరనారాయణ, చేరెడ్డి నర్సారెడ్డి, తుళ్లూరి నరసింహారావు, గొంటు హనుమారెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, సారెడ్డి సాయమ్మ, గురిజాల రాజేష్, పోలయ్య, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాసులు, సారెడ్డి ఓబుల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సింగరాయకొండ నేతల శుభాకాంక్షలు

సింగరాయకొండ: నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని పది గ్రామాల ప్రజలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామిని తూర్పునాయుడుపాలెంలోని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐవోసీ ఎదురుగా ఉన్న టీడీపీ కార్యాలయంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆయన తండ్రి టీడీపీ సీనియర్ నేత దామచర్ల పూర్ణచంద్రరావును కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

ఆదమరిస్తే అంతే..!

పోతురాజు కాలువపై ప్రమాదకరంగా మారిన వంతెన
వాహనదారుల ఆందోళన

ఒంగోలు(రూరల్), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కరణంబలరామ్ కాలనీ వద్ద గత పోతురాజు కాలువపై గల వంతెన ప్రమాదకరమైన స్థితికి చేరింది. ఈ వంతెనపై వాహనదారులు, పాదాచారులు ప్రయాణించాలంటే భయపడుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం పోతురాజుకాలువ వంతెనపై ఇరు పక్కలా ఉన్న ఇనుప అడ్డీలు తుప్పు పట్టి దెబ్బతిని పోయాయి. వాటిని దొంగలు చోరీ చేశారు. దీతో వంతెనపై రక్షణ గోడలు, లేదా ఇనుప అడ్డీలు లేకుండా పోయాయి. గత ప్రభుత్వంలో కార్పొరేషన్ అధికారులకు స్థానికులు ఈ వంతెన రక్షణ గోడలు పునరుద్ధరణ కోసం వినతులు అందించారు. అయితే దీని మరమ్మతులు గురించి ఎవరూ పట్టించుకోవటం లేదు. ఇప్పటికే పలు సందర్భాలలో ఆటోలు ప్రమాదవశాత్తు వంతెనపై నుంచి కాలువలో పడ్డాయి. వాహనదారులు గాయాలపాలయ్యారు. ఈ వంతనపై నుంచి కరణం బలరామ్‌కాలనీవాసులు, ముక్తినూతలపాడు, కేశరాజుకుంట కాలనీలకు చెందిన ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ వంతెనకు రక్షణ గోడులు నిర్మించి ప్రమాదాలు నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



రక్షణ గోడలు లేని వంతెనపై వాహనాల రాకపోకలు

ఉత్సాహంగా పలు సంఘాల క్యాలెండర్ల ఆవిష్కరణ



ఏకేయూలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న వీసీ మూర్తి, ప్రొఫెసర్లు



ఏపీటీఎఫ్ క్యాలెండర్లను అవిష్కరిస్తున్న డాక్టర్ భగవాన్

ఒంగోలు విద్య, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరంలో బుధవారం నూతన సంవత్సరం పురస్కరించుకుని పలు సంఘాలు ఆధ్వర్యంలో క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణలు ఘనంగా జరిగాయి.

- ఆంధ్రకేసరి యూనివర్శిటీలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైస్ చాన్స్‌లర్ డీవీఆర్.మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబు బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఎడ్ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు వై.వెంకటేశ్వరరావు, దివి రమేష్, గఫార్‌ఖాన్, చంద్రరావు, ఎల్‌వీ.రెడ్డి, ఈశ్వరరెడ్డి, డిగ్రీ కళాశాలల ప్రతినిధులు సూర్యనారాయణ, సుబ్బారావు, పాలకమండలిసభ్యులు గుత్తి రాజమోహన్‌రావు, అనిలాకుమారి, కె.వెంకటేశ్వరరెడ్డి, కె.పద్మావతి, ఎన్.ఈశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ రాజమోహనరావు, వైస్‌ప్రిన్సిపాల్ నిర్మలామణి, సోమశేఖర్, అంచుల భారతీదేవి, కృష్ణారావు, దేవీవరప్రసాద్, పిల్కిల వెంకటరావు, శ్రీనివాస్, దూదేకుల హసన్ పాల్గొన్నారు.
- ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కె.ఉదయభాస్కర్ బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకట్రావు, సీహెచ్.ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.
- ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఒంగోలులోని రెయిన్‌బో డెంటల్ కేర్ ఆసుపత్రిలో డైరెక్టర్ డాక్టర్ మూడి భగవాన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కేవీజీ.కీర్తి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెంకట్రావు, అశోక్‌కుమార్, నాయకులు ఎ.అమ్మయ్య, రాఘవరావు, పీవీ.సుబ్బారావు, లక్ష్మీనారాయణ, సురేష్, రంగారెడ్డి పాల్గొన్నారు.
- ఆపస్ డైరీని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి సీహెచ్.శ్రావణ్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కమ్మ మల్లికార్జునరావు, టి.దిలీప్‌చక్రవర్తి, జిల్లాబాధ్యులు బి.గుణప్రసాద్, వి.చంద్రశేఖర్, కె.నరసింహారావు, కేవీ.శేషారావు తదితరులు పాల్గొన్నారు.
- ఒంగోలు కలెక్టరేట్: ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు తోట తిరుపతిరావు, బంకా సుబ్బారావు, ఆవుల శ్రీనివాసరావు, కొండ్రాజు రమేష్, బండి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న చీమకుర్తి ఎంపీపీ శ్రీనివాసరావు

వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సింగరాయకొండ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దక్షిణ సింహాచలంగా పేరున్న మండలంలోని పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామి, ఉభయ దేవేరులు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను, యోగానంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు ఆంజనేయుడిని సుందరమైన పుష్పాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈవో పి.కృష్ణవేణి. ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకట శేషాలక్ష్మీనరసింహాచార్యులు పర్యవేక్షించారు.

పాలకేంద్రానికి కుర్చీలు వితరణ



కుర్చీలను అందజేస్తున్న నాగేశ్వరరావు

ఒంగోలు(రూరల్), జనవరి1(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కొప్పోలులోని పాలకేంద్రానికి బుధవారం పాలకేంద్రం అధ్యక్షుడు కాట్రగడ్డ నాగేశ్వరరావు ఐదు కుర్చీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులు పాలకేంద్రానికి వచ్చినప్పుడు కూర్చోవటానికి ఇబ్బందిగా ఉండటంతో కుర్చీలను అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతులు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు

ఘనంగా నల్లూరి అంజయ్య శత జయంతి

మద్దిపాడు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచి మరణించే వరకు ప్రజల కోసం, కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి నల్లూరి అంజయ్య అని పలువురు కొనియాడారు. బుధవారం నల్లూరి అంజయ్య శత జయంతి వేడుకలు మండలంలోని పెద్దకొత్తపల్లి, అంజయ్యనగర్, నర్సాయపాలెం గ్రామాల్లో ఘనంగా నిర్వహించి నివాళలర్పించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. బైక్ ర్యాలీ అనంతరం మారెళ్లగుంటపాలెంలోని నల్లూరి అంజయ్య స్థూపం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు.

మంత్రికి హెచ్ఎంల శుభాకాంక్షలు



మంత్రి స్వామికి బొకే అందజేస్తున్న డీఈవో కిరణ్‌కుమార్

ఒంగోలు విద్య, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామిని ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ నాయకులు సత్కరించారు. బుధవారం తూర్పునాయుడుపాలెంలోని మంత్రి స్వామి నివాసంలో ఆయనను కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో డీఈవో కిరణ్‌కుమార్, అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టీఎల్.కాంతారావు, వై.వెంకట్రావు, కోశాధికారి సాయి, డీసీఈబీ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, ఎస్వీ.రాంబాబు, ఆళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేయించుకోవాలి



రైతులతో మాట్లాడుతున్న ఏవో పావని

సంతనూతలపాడు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకింద ప్రీమియం చెల్లించిన రైతులు తప్పనిసరిగా ఈ-పంటనమోదు చేయించుకోవాలని ఏవో పావని తెలిపారు. బుధవారం మండలంలోని పేర్నమిట, కామేపల్లివారిపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పీఎం కిసాన్ పథకానికి సంబంధించి నగదు జమకావాలంటే ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులచేత ఈ-కేవైసీ చేయించుకోవాలన్నారు. ఏఈవోలు వెంకట్రావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

దేశ సమైక్యతను కాపాడుకోవాలి

సంతనూతలపాడు, జనవరి1(ఆంధ్రజ్యోతి): దేశ సమైక్యత, సామరస్యాన్ని కాపాడుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. పేర్నమిట్టలో బుధవారం స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం వెల్లివిరియాలంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలందరికీ నూతనసంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కార్యక్రమంలో పలువరు నాయకులు పాల్గొన్నారు.

చర్చికి వాటర్ ఫిల్టర్ అందజేత

నాగులుప్పలపాడు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఉప్పుగుండూరు గ్రామంలోని దిన్నె మీదనున్న ఇమ్మానియేలు బాప్టిస్ట్ చర్చికి లక్కెనబోయిన బర్నబా జ్ఞాపకార్థం ఆయన సోదరి, బావ కొలకలూరి అబిగయేలు, విజయ్ దంపతులు వాటర్ ఫిల్టర్‌ను బుధవారం అందజేశారు. దాతలను సంఘ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో సంఘకాపరి రాఘవరావు, కొలకలూరి సుబ్బారావు, గద్దె నాగేశ్వరరావు, వామనగుంట వెంకట్రావు, కాకుమాను భక్తవత్సలం, మాడుగుల కృపారావు తదితరులు పాల్గొన్నారు.

రేపు అద్దంకిలో 'ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీలు

అద్దంకి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగోసెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఆధ్వర్యంలో, అద్దంకిలో రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ సౌజన్యంతో శుక్రవారం జరగనున్నాయి. అద్దంకిలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభం కానున్నాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుంచి మహిళలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండవ బహుమతిగా రూ.6వేలు, 3వ బహుమతిగా రూ.4వేలు అందజేయనున్నారు.పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ గిఫ్ట్‌ను అందజేయనున్నారు.

హెల్మెట్ నిబంధనను సడలించాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో సీనియర్ సిటిజెన్స్‌కు, మహిళలకు హెల్మెట్ నిబంధనల్లో సడలింపు ఇవ్వాలని భారత హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణాలలో స్కూటీ మీద ప్రయాణం చేసే వారు దాదాపుగా సీనియర్ సిటిజన్స్, మహిళలే ఉంటారన్నారు. సీనియర్ సిటిజన్స్ వయస్సు రిత్యా హెల్మెట్ పెట్టుకుంటే పక్కన వచ్చే వాహనాలు గుర్తించే పరిస్థితి ఉండదని, అందువల్ల హెల్మెట్ సడలింపు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


ట్రాక్టర్ అపహరణ

ఇంకొల్లు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇంకొల్లుకు చెందిన కొడాలి కృష్ణప్రసాద్ పావులూరు రోడ్డులోని తన కొష్టం వద్ద ఉంచిన ట్రాక్టర్ అపహరణకు గురైందని బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కొష్టం ముందు ఉంచిన ట్రాక్టర్ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులను ఆశ్రయించారు.

మద్యం తాగడం ఈ రోజుల్లో సహజమైంది. వీధికొక తాగునీటి కుళాయి ఉందో లేదో తెలీదు కానీ వీధికొక మద్యం దుకాణం మాత్రం ఉంది. పల్లెపల్లెనా ఏరులై పారుతోంది. జనాన్ని మత్తులో ముంచుతోంది. మనుషుల జీవితంతో అంతగా పెనవేసుకుపోయిన వ్యసనమిది. ఈ రోజుల్లో తాగుడుకు ఎవరైనా దూరంగా ఉంటే వారిని బుద్ధిమంతులుగా కీర్తిస్తారు. ఇలా ఊరికి పది మంది ఉంటేనే వారిని ఉత్తములుగా కితాబిస్తారు. అలాంటిది.. ఒకేచోట నివసించే కొన్ని వందలమంది మద్యాన్ని నిషేధిస్తే అది ఆదర్శమే అవుతుంది. ఆ ఆదర్శం పేరే తూర్పుకంభంపాడు. ముండ్లమూరు మండలంలోని మారుమూల పల్లె ఇది. దీనితోపాటు ఇదే పంచాయతీలోని భట్లపల్లిలోనూ ఈ ఒరవడి కొనసాగుతోంది. ఈ గ్రామాల్లో మద్యం అమ్మకాలుండవు. తాగుడు అంటేనే ఈసడించుకునే స్థాయిలో యువతలోనూ చైతన్యం తీసుకొచ్చారు. 90 శాతానికిపైగా అక్షరాస్యతను సాధించారు. కొద్దిరోజులుగా కాదు.. కొన్నేళ్లుగా కాదు... దశాబ్దాల క్రితం రూపుదిద్దుకున్న ఆ ఆదర్శంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

ఇచ్చట మద్యం నిషేధం

తూర్పుకంభంపాడు, భట్లపల్లి గ్రామాలు ఆదర్శం



భట్లపల్లి వ్యూ



అందరిదీ ఒకేమాట

మా ఊళ్లో కొన్ని దశాబ్దాల నుంచి మద్యం దుకాణాల ఏర్పాటుకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాం. మా చిన్నతనంలో కట్టుబాటుంది. ఊళ్లో ఎవ్వరూ కూడా మద్యం అమ్మినా, తాగినా వారిని ఆరు నెలల పాటు బహిష్కరిస్తామని మా పెద్దలు దండోరా వేయించి చెప్పేవారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అందరూ మద్యానికి దూరంగా ఉంటున్నారు.

- తేలుకుట్ల బ్రహ్మం, ఎంపీటీసీ, భట్లపల్లి



మా ఊళ్లో ఇప్పటిదాకా మద్యం సీసా చూడలేదు

నాకు 84 ఏళ్లు. ఊహ వచ్చిన దగ్గర నుంచి మా గ్రామంలో మద్యం గానీ, సారాయి గానీ చూడలేదు. మా ఊళ్లో ఎవరైనా తాగొచ్చినా, లేక బయట వ్యక్తులు తాగి వచ్చినా చిన్నచూపు చూస్తారు. అందరం వెళ్లి అతనికి మరోసారి తప్పు చేయవద్దని చెప్పి మానిపిస్తాం. పండుగ వచ్చినా పబ్బం వచ్చినా ఇదే కట్టుబాటు.

- చాగంటి లక్ష్మీనారాయణ, తూర్పుకంభంపాడు



పొరుగూరు వెళితే గౌరవంగా చూస్తున్నారు

మా గ్రామంలో మద్యం విషయంలో నిర్ణయాలు కఠినంగా ఉంటాయి. అందువల్లే మా పెద్దలు తీసుకున్న నిర్ణయం బేష్. దుకాణాలు లేక పోవటం వల్ల మా గ్రామంలో చదువుకున్న యువకులు మద్యానికి చాలా దూరంగా ఉన్నారు. పొరుగూరుకు వెళితే మాకు మంచి గౌరవం లభిస్తోంది.

- కనగాల నరేష్ బాబు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, తూర్పుకంభంపాడు

- దశాబ్దాలుగా మందు ముట్టని పల్లెలు
- లిక్కర్ తాగినా, అమ్మినా ఆరు నెలలు వెలి
- పూర్వకాలం నుంచి ఇదే కట్టుబాటు
- ఆ గ్రామాల్లో 90 శాతంపైనే అక్షరాస్యత

ముండ్లమూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : 'ఇందుగలడు అందులేడన్న సందేహంబు వలదు' అన్నట్టు మద్యం అమ్మకాలు లేని ప్రాంతం లేదు. చిన్నాపెద్ద తేడా లేకుండా మద్యం సేవించటం పరిపాటిగా మారిపోయింది. ఇటువంటి కాలంలో మద్యాన్ని గ్రామాలకు రానీయకుండా దశాబ్దాలుగా తూర్పుకంభంపాడు, భట్లపల్లి ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆ రెండు గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు నిర్వహించడానికి గానీ, మద్యం బాటిళ్లు తీసుకురావడానికి గానీ ఏ ఒక్కరూ సాహసించరు. ఒకవేళ ఎవరైనా తాగి వస్తే వెంటనే ఆ వ్యక్తిని గ్రామం నుంచి ఆరు నెలలపాటు బహిష్కరిస్తారు. గ్రామ పెద్దలే ఈ శిక్ష విధిస్తారు. గ్రామస్థులంతా దాన్ని శిరసావహిస్తారు. ఆ రెండు గ్రామాల్లో కొన్ని దశాబ్దాలుగా మద్యం లేకపోవటంతో చైతన్యం పెరిగింది. చదువుపై దృష్టి కేంద్రీకరించారు. అందువల్లే ఆ గ్రామాల్లో 90 శాతంపైగా అక్షరాస్యత ఉంది. ప్రతి ఇంటిలో ఉద్యోగులున్నారు.

పూర్వం నుంచే మద్యానికి దూరం

మండలంలోని తూర్పుకంభంపాడు పంచాయతీ మండలానికి సుదూరం ఉంటుంది. తూర్పుకంభంపాడులో 250 గృహాలు ఉన్నాయి. వెయ్యి మంది జనాభా ఉన్నారు. ఇక్కడ కొన్ని దశాబ్దాల నుంచి మద్యం దుకాణాలు లేవు. పూర్వీకుల నుంచి ఇదే పద్ధతి కొనసాగుతోంది. దీన్ని కట్టుబాటుగా నిర్ణయించుకున్నారు. ఎవరైనా మద్యం తాగినా, గొలుసు దుకాణం నిర్వహిం చినా వెలివేయాలని పూర్వమే గ్రామ పెద్దలు నిర్ణయిం చారు. ఆ నిర్ణయానికి ప్రతి ఒక్క కట్టుబడి ఇప్పటికీ మద్య నిషేధాన్ని అమలు చేస్తున్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మద్యం సేవించి గ్రామంలోకి వచ్చి అల్లరి చేస్తే గ్రామం నుంచి పంపేస్తారు. తూర్పుకంభంపాడు పంచాయతీ పరిధిలోని భట్లపల్లి గ్రామంలో 150 కుటుంబాలున్నాయి. ఐదు వందల మంది జనాభా ఉన్నారు. ఈ గ్రామంలోనూ ఇప్పటి వరకు మద్యం దుకాణం లేదు.

అక్షరాస్యతలోనూ ఆదర్శమే

మండలానికి సుదూర ప్రాంతంలో ఉన్నా కూడా తూర్పుకంభంపాడు, భట్లపల్లి గ్రామాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి రెండు దశాబ్దాల నుంచి 90 శాతం అక్షరాస్యత స్థిరంగా ఉండటమే ప్రధాన కారణం. ప్రతి ఇంట్లో ఒకరిద్దరు ఉద్యోగులున్నారు. అదే గ్రామంలో మద్యం గొలుసు దుకాణాలు ఉంటే ఆర్థికంగా నష్ట పోవటమే కాక అక్షరాస్యత కూడా ఆ స్థాయిలో ఉండేది కాదని గ్రామస్థులు చెబుతున్నారు.

గొడవల్లేని గ్రామాలుగా..

మండలంలోని 21 పంచాయతీలు, 52 గ్రామాలు ఉండగా 50వేల మంది జనాభా ఉన్నారు. 20 పంచాయతీలున్నాయి. ప్రతి గ్రామంలోనూ మద్యం తాగి గొడవలు పడి పోలీసుస్టేషన్ మెట్లు తొక్కిన సందర్భాలున్నాయి. తూర్పుకంభంపాడు, భట్లపల్లి గ్రామాల నుంచి ఏ ఒక్కరు కూడా మద్యం తాగి గొడవ పడినట్టు పోలీసుస్టేషన్‌కు వచ్చిన సందర్భాలు లేవు. అటువంటి కేసులూ నమోదు కాలేదు.

తూర్పుకంభంపాడు గ్రామం వ్యూ





పట్టుబడిన నిందితుడిని, మద్యం బాటిళ్లను చూపుతున్న అధికారులు

51 మద్యం సీసాలు పట్టివేత

ఒంగోలు(క్రైం), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా నిల్వ ఉంచిన మిలటరీ మద్యం 51 ఫుల్‌బాటిళ్ళు స్వాధీనం చేసుకొని, విక్రయిస్తున్న ఎం.శ్రీరాములశెట్టిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం ఒంగోలు నగరం వెంగముక్కపాలెం రోడ్డులో గోతం సంచులలో నిల్వ ఉంచి మద్యం బాటిళ్ళు విక్రయిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు చెప్పారు. నిందితుడు శ్రీరాములు, మద్యం బాటిళ్ళను ఒంగోలు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో అప్పగించారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు ఆర్.నరహరి, ఎస్.రామారావు, ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మసముద్రం విద్యార్థినుల ప్రతిభ



ప్రశంసాపత్రాలతో విజేతలు

నాగులుప్పలపాడు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారతదేశ సంస్కృత కళాశాలల విద్యార్థులకు తిరుపతిలోని సాంస్కృత యూనివర్శిటీలో గత నెల 31 వరకు నిర్వహించిన సౌత్‌జోన్ క్రీడా పోటీల్లో తిమ్మసముద్రం గ్రామంలోని గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. ఆర్చరీలో కె.పాపమాంబ రెండవ బహుమతి సాధించారు. తైక్వాండోలో జి.హేమంతకుమారి, జావెలిన్‌త్రోలో టి.జ్యోతి, 100 మీటర్ల పరుగు పందెంలో కె.సుబాషిణి, బ్యాడ్మింటన్‌లో బి.వనజ, ఎల్.ఆసీఫా తృతీయ బహుమతులు పొందారు. క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులను బుధవారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపాల్ ముద్రబోయిన రామచంద్ర, కోచ్ సాదినేని వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్లు అన్నవరపు సునీత, పతకమూరి మాధవరావు, పీవీ.రావు, కళాశాల ఈవో లీలాకృష్ణ తదితరులు అభినందించారు.

రేపు అంధులకు ఆటల పోటీలు

ఒంగోల నగరం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): లూయి బ్రెయిలీ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 3వ తేదీన అంధులకు ప్రత్యేక ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విభిన్నప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని అంధులకు ఒంగోలు నగరం సంతపేటలోని డీఆర్ఆర్ఎం ప్రభుత్వ పాఠశాలలో ఈ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే స్థానిక పీజేఆర్ఎస్ హాలులో లూయిబ్రెయిలీ జయంతి వేడుకలను కూడా నిర్వహిస్తున్నట్లు ఆ మె తెలిపారు.

ఫొటో, వీడియోగ్రఫీలో ఉచిత శిక్షణ

ఒంగోలు నగరం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రూడ్‌సెట్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుంచి 30 రోజుల పాటు నిరుద్యోగ యువతకు వీడియోగ్రఫీ, ఫొటోగ్రఫీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. 19-45 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8309915577 సెల్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.



ఎంపికైన క్రీడాకారులతో కబడ్డీ అసోసియేషన్ సభ్యులు

ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక

చినగంజాం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలబాలికల జట్లను బుధవారం ఎంపిక చేసినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ మన్నెం శివనాగేశ్వర రావు, కార్యదర్శి చెరుకూరి పుల్లయ్య తెలిపారు. డిసెంబరు 24వ తేదీన మార్కాపురంలో జిల్లా బాలబాలికల కబడ్డీ జట్లకు బాలుర జట్టుకు 20 క్రీడాకారులను, బాలికల జట్టుకు 20 మంది ప్రాబబుల్స్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. డిసెంబరు 25వ తేదీ నుంచి బాలుర జట్టుకు స్థానిక రామకోటేశ్వర దేవస్థానం ప్రాంగణంలో, బాలికల జట్టుకు వాడరేవులో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులలో 12 మందిని బాలుర జట్టుకు, బాలికల జట్టుకు 12 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన బాలబాలికల కబడ్డీ జట్లు ఈ నెల 3, 4 తేదీలలో కర్నూలులో జరిగే 50వ అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు కొండపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిస్వామిరెడ్డి, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు పి.వెంకయ్యనాయుడు, జి.రాంబాబు, పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాలుర జట్టు : టి.సాయిబాబు(కెప్టెన్), బ్రహ్మారెడ్డి, (రాజుబంగారుపాలెం, కుక్కలవారిపాలెం), మహబూబ్ యాసీన్ (తుర్లపాడు), సీహెచ్‌శివ (గజ్జలకొండ), గురు రాఘవ (ఆకివీడు), వంశీకృష్ణ (అర్ధవీడు), దుర్గయశ్వంత్ (చినగంజాం), మనోజ్, శివసాయికృష్ణ (సోపిరాల), అజయ్‌బాబు, శివాజీ(పెదగంజాం), కోచ్ ముంగుర కోటేశ్వరారవు, మేనేజర్ ఎం.తిరుపతిరెడ్డి

బాలికల జట్టు : షాకీరా (కెప్టెన్, మార్కాపురం), చైతన్య (చినగంజాం), దీపిక, యామిని, అనన్య, జ్యోత్స్న, వెంకటలక్ష్మి, వి.అనన్య (అడవీధిపాలెం), ఝాన్సీ, రత్నదీపిక, మేరీ కీర్తన, ధరణి (వాడరేవు), టీమ్ కోచ్ లలితాంబ, మేనేజర్ బి.సతీష్‌బాబు.

రైల్లో నుంచి జారిపడి యువకుడి మృతి

ఒంగోలు(క్రైం), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రైలు నుంచి జారి పడి యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం ఒంగోలు-సూరారెడ్డిపాలెం రైల్వేస్టేషన్‌ల మధ్యలో జరిగింది. మృతుడు ముదురు గులాబీరంగు చొక్కా, బులుగు రంగు జీన్స్‌ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఎడమ ఛాతిపైన ఎస్ఎస్ అని పచ్చబొట్టు ఉంది.

పాఠశాలలో తాగునీటికి కటకట

- ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో పనిచేయని ఆర్వో ప్లాంట్
- అపరిశుభ్రమైన నీరే విద్యార్థులకు దిక్కు



సంతనూతలపాడు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : సంతనూతలపాడులోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు నాలుగు వారాలుగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. స్కూల్లోని రెండు ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురవడంతో నిర్వాహకులు బయట నుంచి కొనుగోలు చేసిన నీటిని తెచ్చి సుచి, శుభ్రత లేని డ్రమ్ముల్లో పోయిస్తున్నారు. గత్యంతరం లేక విద్యార్థులు వీటినే తాగుతున్నారు. డ్రమ్ముల్లో నీరు అయిపోతే స్కూల్ బయట ఉన్న చేతిపంపు నీరు తాగి దాహార్తి తీర్చుకుంటున్నారు. స్కూల్ బయట చేతిపంపు సమీపంలో విద్యుత్ వైర్లు ఉన్నాయి. దీనికి టేపు చుట్టి ఉంది. చేతిపంపు నీటి కోసం వచ్చిన వారికి విద్యుత్ వైర్లు తగిలే ప్రమాదముంది.



పనిచేయని ఆర్వో ప్లాంట్



ఉన్నతాధికారులకు వివరించాం

స్కూల్‌లో ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైన మాట వాస్తవమే. సమస్యను ఉన్నతాధికారులకు వివరించాం. బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. విద్యార్థులకు తాగునీటి సమస్యలేకుండా వాటర్ కొనుగోలు చేస్తాం. విద్యుత్ వైర్ల విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తాం.

- వర్షిణి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్



డ్రమ్ములో నీటిని తాగుతున్న విద్యార్థులు

పేద విద్యార్థుల ఉన్నతే లక్ష్యం

విద్యోన్నతి ట్రస్ట్ డైరెక్టర్ ధూళిపాళ్ల

పంగులూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల స్థాయిలో పదవ తరగతి పూర్తయిన అనంతరం తెలివైన విద్యార్థులు తమ చదువులు కొనసాగించాలనే లక్ష్యంతో విద్యోన్నతి ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు విద్యోన్నతి ట్రస్ట్ సంస్థ డైరెక్టర్ ధూళిపాళ్ల వీరనారాయణ తెలిపారు. పంగులూరులో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలివైన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో తమ చదువులు మధ్యలో ఆపకూడదనే ఉద్దేశంతో 2022లో ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పంగులూరు, ఇంకొల్లు, అద్దంకి మండలాల్లోని 25 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఒకే రోజు మండల కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. భౌతిక, రసాయన జీవ శాస్త్రాలతో పాటు గణితం, తెలుగు, ఇంగ్లీష్, కరెంట్ అఫైర్స్‌కు సంబంధించి 60 ఆబ్జెక్టివ్ బిట్స్‌తో పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షలో మూడు మండలాలలో అత్యధిక మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులను గుర్తించి వారు ఇంటర్ చదివేందుకు ఏడాదికి రూ.10వేల వంతున రెండేళ్ల పాటు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఈ నెల 5వ తేదీన పంగులూరు జడ్పీ ఉన్నత పాఠశాల, ఇంకొల్లు బాలుర ఉన్నత పాఠశాల, అద్దంకిలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో ఉదయం 10 గంటలకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ విద్య పూర్తయిన అనంతరం ఉన్నత చదువు చదివే పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఆర్థిక సాయం అందించే వారికి తమ ట్రస్ట్ ద్వారా ట్యాక్స్ మినహాయింపు లభిస్తుందని వీరనారాయణ తెలిపారు.

అవీ..ఇవీ



గోశాలకు గ్రాసం అందజేస్తున్న హృదయాల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

కేతగుడిపి గోశాలకు పశుగ్రాసం పంపిణీ

తర్లుపాడు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేతగుడిపి కేధారేశ్వర స్వామి గోశాలకు కంభం పట్టణానికి చెందిన హృదయాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2 ట్రాక్టర్‌ల పశుగ్రాసాన్ని అందజేశారు. రెండేళ్లుగా కంభం కేంద్రంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టినటు చైర్మన్ పులి ప్రసాద్ తెలిపారు. ఇటీవల కంభంలో అక్రమంగా తరలిస్తున్న గోవులను గోశాలలో ఉంచి వాటి సంరక్షణ చూస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం లైన్స్ క్లబ్ అధ్యక్షులు తల్లం వెంకట రామకృష్ణారావు, ఉపాధ్యక్షులు భూపతి కాశయ్య, కోశాధికారి బీవీ రంగయ్య, గోశాల ప్రతినిధులు కొల్లి విజయ తదితరులు పాల్గొన్నారు.


చెస్‌లో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన విద్యార్థులు

చెస్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు

పొదిలి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఏపీ స్కూల్‌గేమ్స్ చెస్ చాంపియన్ షిప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలను జవ్వాజి విఘ్నేష్‌గుప్తా, జవ్వాజి పాణ్యశ్రీవల్లిలు సాధించారు. అండర్ బాలుర విభాగంలో విఘ్నేష్‌గుప్తా ప్రథమస్థానం, అండర్ -8 బాలికల విభాగంలో పాణ్యశ్రీ వల్లి ద్వితీయస్థానం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయిలో రాణించి పొదిలికి మంచిపేరు తేవాలని వారు ఆకాంక్షించారు. ఈనెల 17నుంచి కాకినాడలో జరిగే జాతీయ స్థాయి చెస్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటున్నట్లు తల్లిదండ్రులు సునీల్‌గుప్తా, హరికలక్ష్మిలు తెలిపారు.

బ్యాంకు ఉద్యోగులుగా ఎంపిక


యూనిస్


సుహైల్ అహ్మద్

మార్కాపురం వన్ టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ బుధవారం ప్రకటించిన ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని రామానుజన్ అకాడమీ ఆఫ్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్(రేస్) కోచింగ్ సెంటర్ విద్యార్థులు బ్యాంకు ఉద్యోగులుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేస్ సంస్థ గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, డైరెక్టర్ బత్తుల లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ తమ సెంటర్‌లో శిక్షణ పొందిన షేక్ యూనిస్ ఆంధ్ర ప్రగతి గ్రామీణా బ్యాంకులో స్కేల్ 1 ఆఫీసర్‌గా, షేక్ సుహైల్ అహ్మద్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో క్లర్క్‌గా ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేస్ అధ్యాపకులు నాగేశ్వరరావు, సుబ్బయ్య, నరసయ్య, సత్యనారాయణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికైన ఆర్య వైశ్య సంఘం సభ్యులు

మండల ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

పెద్ద దోర్నాల, జనవరి 1(ఆంధ్రజ్యోతి):స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మండల ఆర్య వైశ్య సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పబ్బతి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా సంకా ప్రసన్న, కార్యదర్శిగా వెచ్చా రఘు, జనరల్ కార్యదర్శిగా గుంట్ల చలపతిరావు, కోశాధికారిగా పెరుమాళ్ల రామారావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు మాజీ సర్పంచ్‌గా వెచ్చా హరగోపాల్, నాగెళ్ల సత్యనారాయణ, ఐతా వెంకట సుబ్బారావు, గ్రంధి రామ భద్రారావు, రావి కింది నరసింహారావు, చీదెల్ల నారాయణ, సుబ్బారావు, పీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి


క్యాలెండర్‌లు విడుదల చేస్తున్న డాక్టర్ దర్శి రామకృష్ణ

మార్కాపురం వన్ టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఇష్టంతో చదవాలని డాక్టర్ దర్శి రామకృష్ణ అన్నారు. స్థానిక జ్ఞానశ్రీ నీట్, ఐఐటీ, జేఈఈ అకాడమీలో బుధవారం అకాడమికీ సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.లత, డాక్టర్ ఫణీంద్రత రెడ్డి, డైరెక్టర్ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్ పీఠం ఎవరికి దక్కేనో ?

పలువురు టీడీపీ నేతల యత్నాలు

ఎమ్మెల్యే కందుల ఆశీస్సులు ఉన్నవారికే అవకాశం

పొదిలి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియమకాలు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో టీడీపీ నేతలు చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మర చేస్తున్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆశీస్సులకోసం నాయకులు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా పార్టీలో కీలకంగా ఉన్న నేతలు, సీనియర్ నాయకులు కావడంతో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోననే ఊహాగానాలు కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి. ముఖ్యంగా పొదిలి, కొనకనమిట్ల మండలాల నుంచి పలువురు పోటీలో ఉన్నట్లు సమాచారం. పొదిలి మండలం నుంచి పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మరో సీనియర్ నేత తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద చైర్మన్ పీఠాన్ని ఆశిస్తున్నారు. పార్టీ అగ్రనేతల ఆశీస్సులు పొందేందుకు తమవంతు ప్రయత్నాలు ఆరంభించారు. చైర్మన్ పీఠం ఏ వర్గానికి రిజర్వుడు అవుతుందో తెలియకపోయినప్పటికీ ఓసీ సామాజిక వర్గం నుంచి పోటీ అధికంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అదే విధంగా కొనకనమిట్ల మండలం నుంచి టీడీపీ యువనాయకుడు కామసాని రామిరెడ్డి పదవిని ఆశిస్తున్నట్లు సమాచారం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం పెద్దఎత్తున కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించి కార్యకర్తలకు, పార్టీకి విధేయుడిగా ఉన్నానని, తనకు చైర్మన్ పీఠం అప్పగించాలని గును



పూడి భాస్కర్ కోరుతున్నట్లు తెలిసింది. అదే విధంగా ఆవులూరి యలమంద కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యనివ్వాలని, ఆకోటాలో తనకు చైర్మన్ పదవి కట్టబెట్టాలని నేతల దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిసింది. యువనాయకుడు రామిరెడ్డి కొనకనమిట్ల మండలంలో బలమైన ప్రత్యర్థివర్గంతో పోరాడి పార్టీ అభివృద్ధికి కృషి చేసినందున తనకు ఏఎంసీ చైర్మన్ పదవి ఇవ్వాలని గట్టిగా పట్టుబడుతున్నట్లు సమాచారం. అయితే మార్కాపురం ఓసీ అయిందనే సంకేతాలు వస్తున్నాయి. ఒకవేళ బీసీలకు కేటాయిస్తే కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షుడు మోరబోయిన బాబురావు తనకు చైర్మన్ పదవి ఇవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎస్సీలకు కేటాయిస్తే టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పందు చికెన్ అధినేత వరికుంట్ల అనిల్‌కే ఏఎంసీ పీఠం దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి పొదిలి మండల రాజకీయాల్లో అనిల్ క్రియాశీలకపాత్ర పోషిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన తల్లి వరికుంట్ల కాంతమ్మను కుంచేపల్లి సర్పంచ్‌గా బరిలో నిలిపి ప్రతికూల పరిస్థితుల్లో సైతం గెలిపించుకొని సత్తా చాటారు. ఎస్సీలకు కేటాయిస్తే అనిల్‌కే పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో కొనకనమిట్ల మండలానికి పదవి కేటాయించినందున ఈసారి పొదిలి మండలానికి చెందిన వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని మండల నాయకులు గట్టిగా కోరుతున్నట్లు తెలిసింది. గతంలో టీడీపీ పాలనలో చైర్మన్ పదవిని చివరి వరకు ఎవరికీ ఇవ్వకుండా చివరి ఆరునెలలు సమయం ఉండగా కొనకనమిట్ల మండలానికి చెందిన చప్పిడి రామలింగయ్యకు కట్టబెట్టారు. ఈసారైనా మర్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో నియమిస్తుందా లేదా అనే సందేహాలు ఉన్నాయి. అదే ఓసీకి రిజర్వుడు అయితే మాత్రం గునుపూడి భాస్కర్, ఆవులూరి యలమంద, కామసాని రామిరెడ్డిల మధ్య ఢీ అంటే ఢీ అన్నట్లు పోటీ ఉండే అవకాశం ఉందని పట్టణ ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా రసవత్తరంగా నడుస్తున్న పొదిలి ఏఎంసీ పీఠం పదవిపై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆశీస్సులు ఎవరికి దక్కుతాయో వేచి చూడాలి.

ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

- **అర్ధరాత్రి నుంచి కోలాహలంగా పట్టణ వీధులు**
- **నాయకుల ఇళ్ల వద్దకెళ్లి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు**
- **ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఇంటి వద్ద టీడీపీ శ్రేణుల సందడి**


ఎమ్మెల్యే ముత్తుములకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అభిమానులు

గిద్దలూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను గిద్దలూరు ప్రాంతంలో అట్టహాసంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి పట్టణంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం పార్టీ నాయకుల ఇళ్ల వద్ద, అధికారుల నివాసాల వద్ద ఆయా పార్టీల శ్రేణులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలుపుతూ కనిపించారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటి వద్ద అర్ధరాత్రి నుంచి పార్టీ శ్రేణులు, అధికారులు భారీగా చేరుకుని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రవేశించగానే పార్టీ అభిమానులతో ఏర్పాటు చేసిన పెద్ద కేక్‌ను


ఎమ్మెల్యే నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మహిళలు

ఎమ్మెల్యే కట్ చేశారు. వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు భారీగా చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. అలాగే వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి ఇంటి వద్ద కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నాయకుల ఇళ్లకు పోటెత్తిన కార్యకర్తలు, అభిమానులు

మార్కాపురం : నూతన సంవత్సర వేడుకలు మార్కాపురం పట్టణంలో బుధవారం ఘనం గా జరిగాయి. రాజకీయ ప్రముఖులు, అధికారులకు శుభాకాంక్షలు చెప్పేందుకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. దీంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. స్థానిక జవహర్‌నగర్ కాలనీలో కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసి పోయింది. టీడీపీ, వైసీపీ ముఖ్యనాయకులు ఆ ప్రాంతంలోనే ఉండటంతో వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఇంటి వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇసుకేస్తే రాలనంత స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు పోటెత్తారు. ముందుగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి కేక్ కత్తిరించారు. అనంతరం రాజకీయ, వ్యాపార వర్గాలు, అధికారులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కంభం రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్‌కు కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఇంటి దగ్గర జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో వైసీపీ నాయకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడి పాల్గొన్నారు.

మార్కాపురం పట్టణంలో..

మార్కాపురం వన్‌టౌన్, : నూతన సంవత్సర వేడుకలు మార్కాపురం పట్టణంలో బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. 2024


టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో వైపాలెం ఇన్‌చార్జి, నాయకులు

సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025కు స్వాగతం పలికారు. యువత, చిన్నారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటూ కేరింతలు కొట్టారు.

పొదిలిలో

పొదిలి : నూతన సంవత్సర వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి కేకలు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఏడాదిలాగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ తన ఇంటివద్ద భారీకేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా పలుదేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చర్చీలలో జరిగిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. మహిళలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇళ్ల ముందు రంగవళ్లలను తీర్చిదిద్దారు. టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని కలిసేందుకు ప్రత్యేక వాహనాల్లో వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

ఎర్రగొండపాలెంలో..

ఎర్రగొండపాలెం రూరల్ : నూతన సంవత్సర వేడుకలు ఎర్రగొండపాలెంలో బుధవారం ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ కార్యలయంలో జరిగిన వేడుకల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ అధ్వర్యంలో..

వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నివాసం సమీపంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

త్రిపురాంతకంలో

త్రిపురాంతకం : నూతన సంవత్సర వేడుకలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. 2024కి వీడ్కోలు, 2025కి స్వాగతం పలుకుతూ మంగళవారం అర్ధరాత్రి నుంచే యువకులు కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. బుధవారం అన్ని గ్రామాలలో పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్సాహంగా వేడుకలు

పెద్ద దోర్నాల మండలంలో నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. కొత్త ఏడాది సమయం మొదలవ్వగానే కేరింతలు వేస్తూ బాణసంచా కాల్చి, సంబరాలు చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రామలింగయ్య మృతి టీడీపీకి తీరని లోటు

- మార్కాపురం ఎమ్మెల్యే కందుల

కొనకనమిట్ల, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : టీడీపీ సీనియర్ నాయకుడు, పొదిలి వ్యవసాయమార్కెట్ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య మృతి టీడీపీకి తీరని లోటని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గుండె పోటుతో మృతి చెందిన రామలింగయ్య (63) మృతదేహానికి ఎమ్మెల్యే కందుల చినమనగుండం గ్రామంలో బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈయన చినారికట్ల సొసైటీ అధ్యక్షులుగా, నమన గుండం గ్రామ సర్పంచ్‌గా 2014 నుంచి 2019 వరకు, పొదిలి వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్‌గా విశేష సేవలందించారని కొనియాడారు.


మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న టీడీపీ నేతలు (ఇన్‌సెట్లో) రామలింగం (ఫైల్)

ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రామలింగయ్య కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం గ్రామస్థుల కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. రామలింగయ్యకు భార్య ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. సంతాపం తెలియజేసిన వారిలో టీడీపీ రాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్, ఆపార్టీ అధ్యక్షులు మోరబోయిన బాబురావు, మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి, కనకం నరసింహారావు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖ్‌దేవ్, ముప్పా కాటంరాజు, తాడివారి పల్లి కాశయ్య, తాళ్ళపల్లి సత్యనారాయణ, కాశిరెడ్డి, పొదిలి మానవతాస్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు ముప్పల పార్థసారధి, కాకునూరి యలమందారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, అశోక్, బాజీ, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు


కంభంలో ప్రదర్శన నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయండి

కంభం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో జనవరి 5వ తేదీన జరిగే హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా మాజీ కోశాధికారి బాదం మనోహర్ పిలుపునిచ్చారు. బుధవారం కంభం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో మాట్లాడుతూ హిందూ సంఘాలు, ఆర్ఎస్ఎస్ సేవకులు, బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో కంభం పట్టణం మెయిన్ బజార్‌లో పాల్గొని ప్రసంగించారు. ఆలయాలపై జరుగుతున్న దాడులు, ఆలయాల నిర్వహణ హిందూ సమాజానికి ఇవ్వాలంటూ విజయవాడలో 5వ తేదీన హైందవ శంఖారావం నిర్వహిస్తున్నామని, హిందూ ప్రజలందరూ పాల్గొనాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు పల్లెం శ్రీనివాసులు, భారతీయ జనతాపార్టీ నాయకులు, హిందూసంఘాలు, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు.

ఇంటింటికీ కరపత్రాల పంపిణీ

గిద్దలూరు : విజయవాడలో ఈనెల 5వ తేదీన జరుగనున్న హైందవ శంఖారావాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు కోరారు. శంఖారావ బహిరంగ సభకు ప్రతి ఒక్క హిందువు తరలి రావాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేసి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, పట్టణశాఖ అధ్యక్షులు ఎ.ఉదయ్‌శంకర్, బీజేపీ, హిందూ సంఘాల ప్రతినిధులు పుల్లయ్య, సూరె రామచంద్రుడు, నాగేశ్వరరావు, మారుతీప్రసాద్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.


లైఫ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రవీంద్రనాథ్‌రెడ్డి

లైఫ్ సర్టిఫికెట్ నమోదు

గిద్దలూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరులోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు జి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. 2025 సంవత్సరానికి సంబంధించి రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు జీవన ప్రమాణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్)ను సమర్పించాల్సి ఉందని, నేటి నుంచి ఫిబ్రవరి 28వ తేదీలోగా నేరుగా కార్యాలయానికి వచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కర్‌రెడ్డి, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పొదిలిలోనూ ప్రారంభం

పొదిలి : పెన్షనర్ల డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ల నమోదు ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మదార్‌వలి తెలిపారు. ఈకార్యక్రమాన్ని ఎస్‌టీవో చంద్రశేఖర్ ప్రారంభించినట్లు చెప్పారు. కనుక పెన్షనర్లు ఫిబ్రవరి 28లోపు తమ లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. గడువులోపు సర్టిఫికెట్లు సమర్పించని వారికి పెన్షన్ నిలిపివేస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ త్వరగా సర్టిఫికెట్లు ఇవ్వాలని సూచించారు.

దుకాణ యజమాని నిజాయితీ


ఉంగరాన్ని జయరావుకు ఇస్తున్న దుకాణదారుడు మహేష్

మార్కాపురం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): దుకాణంలో సరుకులు కొనేందుకు వెళ్లిన ఓ వ్యక్తి చేతికున్న ఉంగరం పడిపోయింది. ఈ విషయాన్ని ఉంగరం పోగొట్టుకున్న వ్యక్తి దుకాణదారునికి తెలియజేశాడు. వివరాల్లోకి వెళితే స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఎస్ఎస్ కాంప్లెక్స్‌లో కిరాణా దుకాణాన్ని మహేష్ అనే యువకుడు నిర్వహిస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం ఆర్అండ్‌బీ రిటైర్డ్ సూపరింటెండెంట్ పి.జయరావు సరుకులు కొనేందుకు మహేష్ దుకాణానికి వెళ్లాడు. అక్కడ పొరపాటున చేతికివున్న బంగారు ఉంగరాన్ని జారవిడుచుకున్నాడు. ఇంటికి వెళ్లి చూసుకున్న జయరావు ఉంగరం పోయినట్లు గ్రహించి దుకాణదారునికి తెలిపాడు. మూడు రోజులు వెదకగా బుధవారం ఉంగరం దుకాణంలో దొరికింది. వెంటనే జయరావుకు సమాచారమివ్వడంతో ఉంగరాన్ని తీసుకెళ్లారు. నిజాయితీగా దొరికిన ఉంగరాన్ని ఇచ్చిన మహేష్‌ను పలువురు అభినందించారు.



మాజీ ఎంపీపీ దప్పిలి లక్ష్మమ్మ 100వ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

మాజీ ఎంపీపీ దప్పిలి లక్ష్మమ్మ నూరో పుట్టిన రోజు వేడుకలు

- **పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముత్తుముల**

గిద్దలూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే దప్పిలి పాండురంగారెడ్డి భార్య, మాజీ ఎంపీపీ దప్పిలి లక్ష్మమ్మ 100వ పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని విఠా సుబ్బరత్నం కల్యాణ మండపంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని దప్పిలి లక్ష్మమ్మకు పుట్టిన రోజుతోపాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎంపీపీ లక్ష్మమ్మ కుటుంబసభ్యుల మధ్యన నూరో పుట్టిన రోజు కేక్‌ను కట్ చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్యన జరిగిన వేడుకల్లో మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్‌రెడ్డి, కాశిరెడ్డి, కుప్పా రంగసాయి, పాముల వెంకటరమణ యాదవ్, దప్పిలి వినోద్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా వేడుకలు



ఎమ్మెల్యే చిత్రాన్ని గీసి ఉగ్రకు అందిస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు

ఊరూవాడా కొత్త సంవత్సరం వేడుకలు
పలుచోట్ల కేక్ కటింగ్‌లు
కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో పోటెత్తిన టీడీపీ అభిమానులు
పూలదండలు, బొకేలకు పెట్టే ఖర్చును ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి ఇవ్వాలని ఎమ్మెల్యే ఉగ్ర పిలుపు
తొలుత హుండీలో రూ.50 వేల విరాళం వేసి ప్రారంభం
స్పందించిన టీడీపీ శ్రేణులు

కనిగిరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చి ఉగ్రకు శుభాకాంక్షలు చెప్పారు. దీంతో అమరావతి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. అంతేగాక వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ఎమ్మెల్యే వినూత్న నిర్ణయం తీసుకున్నారు. కొత్త సంవత్సరం వేడుకల్లో పూలదండలు, శాలువాలకు పెట్టే ఖర్చును స్థానిక ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి విరాళాల రూపంలో ఇవ్వాలని ఇచ్చిన పిలుపు నేపథ్యంలో స్పందన వచ్చింది. తొలుత ఎమ్మెల్యే తన సొంత నగదు రూ.50వేలను హుండీలో వేశారు. ఆ తర్వాత శ్రేణులు కూడా విరాళాలు ఇచ్చాయి. తొలుత ఎమ్మెల్యే ఉగ్ర పట్టణంలోని పలు దేవాలయాలకెళ్లి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, వీవీఆర్ మనోహరరావు, నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముచ్చుమూరి చెంచిరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, కమతం వెంకటేశ్వర్లు, గుదే రమణయ్య, జంషీర్, సిద్దాంతి బారాయిమాం, గుడిపాటి ఖాదర్, అహ్మద్, షరీఫ్, రోషన్‌సందాని, తెలుగు మహిళలు కరణం అరుణ, షేక్ వాజిదాబేగం పాల్గొన్నారు.



దర్శిలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు, పాల్గొన్న కడియాల రమేష్ తదితరులు

దర్శిలో టీడీపీ ఇన్‌చార్జి లక్ష్మి ఆధ్వర్యంలో...

దర్శి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సర వేడుకలు బుధవారం దర్శిలో ఘనంగా జరిగాయి. స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకుడు కడియాల రమేష్, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. అదేవిధంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

ముండ్లమూరులో...

ముండ్లమూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్ దంపతులకు దర్శిలోని పార్టీ కార్యాలయంలో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి సూచనతో నాయకులు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. వారిలో మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, నేతలు కంచుమాటి శ్రీనివాసరావు, కూరపాటి శ్రీనివాసరావు, మట్టా సుబ్బారెడ్డి, సుంకర రాఘవరెడ్డి, డాక్టర్ పాశం వెంకటేశ్వరరావు, బిజ్జం వెంకటసుబ్బారెడ్డి, చాగంటి రాంబాబు, హనుమంతరావు, నాగసూరి సుబ్బయ్య, కట్టా చినవెంకంబొట్లు, ఏరేసు వెంకటేశ్వరరెడ్డి, టీ ఇంద్రసేనారెడ్డి, కూరపాటి నారాయణస్వామి, రాగిపిండి నాగేశ్వరరెడ్డి, నిడమానూరి శ్రీనివాసరావు, చొప్పరపు నాగేశ్వరరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, బద్ది గోపాలరెడ్డి, ఇందూరి పిచ్చిరెడ్డి ఉన్నారు.



చిల్డ్రన్ హోంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పోలీసులు

టీడీపీలో చేరిన పెదఉల్లగల్లు సర్పంచ్

మండలంలోని పెదఉల్లగల్లు గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ జనమాల నాగేంద్రం పిచ్చయ్య దంపతులు, మరో 25 మంది టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్‌ల సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. రాచపూడి వెంకటేశ్వర్లు, పులి చెంచయ్య, జనమాల సునీల్, జగ్గం రమేష్, దార్ల రమేష్, కొండ, ఆదాం, రామయ్య, అంబడి డామ్, కత్తి అంజయ్య, కుమ్మటి హనుమంతరావు, రాజేష్, ఊసన్న, వెంకాయమ్మ, దార్ల యాకోబు, ఉమ్మడి విజయ చందరరావు, దాసరి సాల్మన్, పుష్పరాజు, కోటేషు, పొలు కుమార్, వాసు టీడీపీలో చేరారు.

సాగర్ కుడి కాలువ ప్రాజెక్టు చైర్మన్‌ను కలిసిన కంచుమాటి

నాగార్జున సాగర్ కుడి కాలువ ప్రాజెక్టు చైర్మన్ పులుకూరి కాంతారావును వైస్ చైర్మన్ ఉప్పలపాటి చక్రపాణిని మోదేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కంచుమాటి శ్రీనివాసరావు గురజాల వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

పాపూరులో...

పామూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, షేక్ గౌస్‌బాషా, జీ శ్రీను, హజీగౌస్, రజ్జబ్‌బాషా, బీజేపీ నాయకులు కేవీ రమణయ్య పాల్గొన్నారు. తొలుత పామూరు టీడీపీ కార్యాలయంలో నేతలు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

పీసీపల్లి నుంచి...

పీసీపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : కనిగిరిలో ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ నేతలు గడ్డం బాలసుబ్బయ్య, వేమూరి రామయ్య, కరణం తిరుపతయ్య, పువ్వాడి నాగరాజు, కనపర్తి శ్యాంసన్, పల్లా మల్లికార్జున, కసిరెడ్డి ఓబుల్‌రెడ్డి, హనుమారెడ్డి, నాగోతు శ్రీనివాసులు, పరిమి ఈశ్వరరావు, వడ్డెంపూడి మాధవరావు, మండె వెంకట కొండారెడ్డి, మూలె బుజ్జిరెడ్డి, మండె పెద్దిరెడ్డి, బద్దిపూడి ఎబినేజరు, నల్లపనేని రత్తయ్య, చాగంరెడ్డి మాలకొండయ్య(మాజీ), నెలకుర్తి మాలకొండయ్య, చిరుకూరి మాలకొండయ్య, వీరపనేని కేశవులు, ములకా నాగేశ్వరరావు, మోతుకూరి నరసింహం, బండారు రాజు, మాదాసు రమేష్, ముప్పూరి బ్రహ్మయ్య, మూలె వెంకటేశ్వరరెడ్డి, గోనుగుంట్ల చెన్నయ్య, కోమటిగుంట్ల వీరయ్య, దేవరపు కొండపనాయుడు, కూడలి నారాయణ, వడ్డెంపూడి వెంకటసుబ్బయ్య, ఉండేల పిచ్చిరెడ్డి, నెలకుర్తి మాల్యాద్రి ఉన్నారు.

చిన్నారుల నడుమ పోలీసుల వేడుకలు

పామూరులోని చిల్డ్రన్ హోంలో పామూరు సీఐ ఎం భీమానాయక్ ఎస్ఐ కిశోర్‌బాబులు న్యూయర్ వేడుకలను విద్యార్థుల నడుమ జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నూనేవేణి ప్రసాద్ పాల్గొన్నారు.

దొనకొండలో...

దొనకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులకు నోట్‌బుక్స్, పెన్నులను మండల టీడీపీ అధ్యక్షుడు శివకోటేశ్వరరావు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ మాగుంట, నూకసాని బాలాజీ, ఇతర నేతలను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

తాళ్లూరులో...

తాళ్లూరు, జనవరి (ఆంధ్రజ్యోతి) : నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులతోపాటు ఒంగోలులో ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ మంత్రి శిద్దా రాఘవరావులను టీడీపీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, నేతలు బి.ఓబుల్‌రెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, శాగంకొండారెడ్డి, మానం రమేష్‌బాబు, గొల్లపూడి వేణుబాబు, షేక్ కాలేషావలి(బడే), ఐ.శ్రీనివాసరెడ్డి, రాచకొండ వెంకట్రావు, మన్నేపల్లి సమర, పిన్నిక రమేష్‌బాబు, సిహెచ్.వి. నాగిరెడ్డి, ఎం సుజాత ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు తాళ్లూరు బీసీ బాలికల వసతి గృహ విద్యార్థులకు సరిపడా పెన్నులు, లాంగ్ నోట్ బుక్స్‌ను దర్శిలో గొట్టిపాటి లక్ష్మికి అందజేశారు.

ఎంపీపీ కార్యాలయంలో వేడుకలు

ఎంపీపీ చాంబర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో కె.సుందరరామయ్య, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి, వైస్‌ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



పామూరులో కేక్‌ను కట్ చేస్తున్న పువ్వాడి



డాక్టర్ లక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న తాళ్లూరు నేతలు



డాక్టర్ లక్ష్మికి శుభాకాంక్షలు తెలుపుతున్న ముండ్లమూరు నేతలు



కనిగిరిలో ఉగ్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న పీసీపల్లి నేతలు

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

అద్దంకి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : రెండు మోటార్ సైకిళ్లు ఎదురెదురు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయా లయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని గరటయ్య కాలనీకి చెందిన బిక్కి అజయ్ (41) నాగులపాడు సమీపంలోని జగనన్న కాలనీ నుంచి అద్దంకి, మండలంలోని నాగులపాడుకు చెందిన అడుసుమల్లి బాపయ్యచౌదరి అద్దంకి నుంచి నాగులపాడుకు మోటార్ సైకిళ్లపై వెళ్తూ మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత 1-30 గంటల సమయంలో నాగులపాడు రోడ్డులోని శ్మశానం సమీపంలో ఎదురెదురు ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, 108లో అద్దంకి వైద్యశాలకు తరలిస్తుండగా అజయ్ మృతి చెందారు. తీవ్ర గాయాలైన బాపయ్యచౌదరిని ఒంగోలులోని ప్రవేట్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇంకొల్లులో ట్రాక్టర్ అపహరణ

ఇంకొల్లు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లుకు చెందిన కొడాలి కృష్ణప్రసాద్ పావులూరు రోడ్డులోని తన కొష్టం వద్ద ఉంచిన ట్రాక్టర్ అపహరణకు గురైందని బుధవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. 31వ తేదీ ఉదయం కొష్టం ముందు ఉంచగా, బుధవారం ఉదయం 6 గంటలకు చూడగా ట్రాక్టర్ కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రేపు అద్దంకిలో ముగ్గుల పోటీ

అద్దంకి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఆధ్వర్యంలో, అద్దంకిలో రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ సౌజన్యంతో శుక్రవారం జరగనున్నాయి. అద్దంకిలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభం కానున్నాయి. నియోజవర్గంలోని అన్ని మండలాల నుంచి, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుంచి మహిళలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండవ బహుమతిగా రూ.6వేలు, 3వ బహుమతిగా రూ.4వేలు అందజేయనున్నారు.పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ గిఫ్టును అందజేయనున్నారు.

క్రీడలు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయి

పీసీపల్లి, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడంతో పాటు స్నేహబంధాలను పెంపొందిస్తాయని జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యుడు మాదాసు రమేష్‌బాబు చెప్పారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బుధవారం బహుమతులను అందజేశారు. కనిగిరి వీఎన్ వారియర్స్‌కు ప్రథమ బహుమతి కింద రమేష్ రూ.15,116.. ద్వితీయ విజేతగా నిలిచిన విజయనగర్‌కాలనీ టీంకు వనజ మిల్క్‌లైన్ క్రిష్టారెడ్డి రూ.10,116.. తృతీయ విజేతగా నిలిచిన శంఖవరం టీంకు యాడ్ ఫ్రెండ్స్ రూ.5,116లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, బ్రహ్మయ్య, రాజేష్, సునీల్ పాల్గొన్నారు.



విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు షీల్డ్, బహుమతులను అందజేస్తున్న రమేష్

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

ఈపూరుపాలెం(చీరాలటౌన్), జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చీరాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే చెక్‌పోస్ట్ పాయింట్‌లను ఏర్పాటు చేశారు. ఈ క్ర మంలో బోయినవారిపాలెంలో ఏర్పాటు చేసిన పాయింట్‌ను ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ పరిశీలించారు. విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ఇసుక అక్రమ రవాణాకు యత్నిస్తే కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్సై వెంట వీఆర్వో సోమయ్య, స్టేషన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్ఐ చంద్రశేఖర్, వీఆర్వో సోమయ్య

గ్రామాలపై మంచు దుప్పటి

బల్లికురవ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాలపై బుధవారం మంచు దుప్పటి కప్పేసింది. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి విపరీతమైన మంచు కురిసింది. దీంతో ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు దట్టంగా కురవడంతో ఇళ్లల్లో నుంచి ప్రజలు బయటకు రాలేదు. బల్లికురవ అద్దంకి, సంతమాగులూరు రోడ్లలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపంచకపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. ఈ ఏడాదిలో ఇలా ఎప్పుడు మంచు పట్టలేదని ప్రజలు అంటున్నారు. వాహన దారులు తెల్లవారినా లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి కన్పించింది.





వరాహాలతో వ్యాధులు

కనిగిరిలో ఎస్సీ హాస్టల్ చుట్టూ పందుల పెంపకం

కనిగిరి పట్టణం శివనగర్ కాలనీలో ఉన్న ఎస్సీ హాస్టల్ చుట్టూ కొందరు పందుల పెంపకం చేపట్టారు. ప్రత్యేకంగా షెడ్లు వేసి మరీ పెంచుతున్నారు. వాటి నుంచి వచ్చే వ్యర్థాల కారణంగా దుర్వాసన వస్తుండడంతో విద్యార్థులు అల్లాడుతున్నారు. అంతేగాక పలు రోగాలు విజృంభిస్తున్నాయి. నెలల తరబడి వ్యాధుల నుంచి కోలుకోలేక విద్యార్థులు హాస్టల్‌కు రావాలంటేనే భయపడుతున్నారు. వార్డెన్ కు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

- కనిగిరి

కొనుగోలు కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలి

దొనకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్‌లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఏవో లక్ష్మీనారాయణ రైతులకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని కొచ్చెర్లకోట గ్రామంలోని రైతుసేవా కేంద్రంలో బుధవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది 400 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారని ఎకరాకు 30 నుంచి 35 బస్తాల వరకు దిగుబడులు వస్తాయన్నారు. చందవరం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ఉందని చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో బస్తా ధర రూ.1500 ఉండగా ప్రభుత్వం నాణ్యతా ప్రమాణాలన్నీ సరిగ్గా ఉంటే రూ.1725 కొనుగోలు చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 1648 బస్తాల వరి ధాన్యాన్ని కొన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధమహోత్సవం

పామూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : పామూరు మేజర్ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలోని హజరత్ సయ్యద్ కరిముల్లాషా కాదిరి ఉరఫ్ కాలేషాపీర్ దర్గా 59వ కంబల్ గంధ మహోత్సవాన్ని బుధవారం హిందూ- ముస్లిం భక్తులు బుధవారం ఘనంగా నిర్వహించారు. దర్గాను విద్యుత్ దీపాలతో అలంకరించారు. గంధాన్ని ఊరేగించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యారవ, బొల్లా

పామూరు, డిసెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్)నూతన క్యాలెండర్‌ను టీడీపీ నాయకులు యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావులు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక మహలక్ష్మీ మిల్క్ ప్రోడక్ట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఇర్రి కోటిరెడ్డి, యూటీఎఫ్ నాయకులు తిరుపతిరెడ్డి, ఎన్ వీరబ్రహ్మం, కావటి నాగేశ్వరరావు, సుబ్బరాజు, ఉదవ్‌కుమార్, కృష్ణారావు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

కురిచేడు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల ఏపీటీఎఫ్ శాఖ డైరీని బుధవారం ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, ఎంఈవో వస్రాం నాయక్, ఉపాధ్యాయ సంఘం నేతలు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులందరికీ వాటిని అందించనున్నట్లు ఆ శాఖ నేత ఖాజారహంతుల్లా తెలిపారు.

విధుల్లో చేరిన తహసీల్దార్ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ రెండు నెలల సెలవు అనంతరం బుధవారం విధుల్లో చేరారు. నూతన సంవత్సరం రోజున విధుల్లో చేరటంతో డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్, ఏ స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు, వీఆర్‌వోలు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



తహసీల్దార్ లక్ష్మీనారాయణ



1 తొలివిడతలో కుడి కాల్వకు గోదావరి
1 ఏడాదిన్నరకల్లా పూర్తికి ప్రభుత్వం ప్రణాళిక
1 భూసేకరణకు ఆదేశాలు.. రెవెన్యూశాఖ ఏర్పాట్లు
1 వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టిన గ్రహణం వీడింది

గోదావరి గలగలలు.. కృష్ణమ్మ పరుగులతో అనుసంధానం. జలహారతితో నాగార్జునసాగర్ ఆయకట్టుకు జీవం. నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడంతో రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలల ప్రాజెక్టుగా గోదావరి-పెన్నా నదుల అనుసంధానం నిలిచింది. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టు నిలిచిపోగా కూటమి ప్రభుత్వంలో మళ్లీ పట్టాలెక్కించింది. జలహారతి పేరుతో తొలివిడతలో గోదావరి - కృష్ణా నదులను అనుసంధానం చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక రూపొందించారు. నదుల అనుసంధానానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. జలహారతి.. నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టుకు జీవం పోయనున్నది. సాగు నీటి కరువు లేని ప్రాంతంగా ఆయకట్టు అవతరించనున్నదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జలహారతితో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని ఆయకట్టుకు మహర్దశ పట్టనున్నది.

ధరణికోట వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణ సామగ్రి





జలహారతితో.. జీవం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నదుల అనుసంధానానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. విడతల వారీగా నదుల అనుసంధానం పూర్తి చేయాలని నిర్ణయించింది. దీనికి జలహారతి అని నామకరణం చేసింది. జలహారతితో గోదావరి జలాలను కృష్ణా నదికి తరలించనున్నారు. తొలివిడత సాగర్ కుడి కాల్వకు గోదావరి జలాలను తరలిస్తారు. జలహారతి తొలి ప్రయోజనం నాగార్జున సాగర్ జవహర్ కుడి కాల్వ ఆయకట్టు రైతులు పొందనున్నారు. సాగర్ కుడి కాల్వకు గోదావరి జలాలను తరలించే పనులు 2026 జూన్ కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రాజెక్టు అమల్లోకి వస్తే నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టుకు జీవం కానున్నది. సాగునీటి కరువు లేని ప్రాంతంగా ఆయకట్టు అవతరించనున్నది. జలహారతితో పల్నాడు, గుంటూరు, బాపట్ల,

సాగర్ ఆయకట్టుకు మహర్దశ

ప్రకాశం జిల్లాల్లోని ఆయకట్టుకు మహర్దశ పట్టనున్నది. ఈ పథకం వినియోగంలోకి వస్తే సాగర్ కుడి కాల్వ ఆయకట్టు సాగు నీటి సంక్షోభాన్ని అధిగమించవచ్చు. సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాల తరలింపు పథకానికి వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టిన గ్రహణం వీడిందని ఆయకట్టు రైతులు అభిప్రాయపడుతున్నారు. సాగర్ ఆయకట్టులో 2023లో సాగునీటి కరువు వచ్చింది. గత పదేళ్లలో మూడేళ్లు సాగు నీటి సంక్షోభం తలెత్తింది. పంటలు సాగు చేయలేక లక్షలాది మంది రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఇది ఒకవిధంగా ప్రభుత్వానికి కూడా ఆర్థికంగా నష్టం చేకూర్చింది. ఈ పరిస్థితుల్లో నదుల అనుసంధానంలో సాగునీటి కరువును శాశ్వతంగా జయించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇదే జరిగితే ఆయకట్టు రైతులు ఏటా రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం వస్తుంది. దీనిలో భాగంగా గోదావరి-బనకచర్ల అనుసంధానం చేసేందుకు ప్రణాళికను ప్రభుత్వం విడుదల చేసింది.

చంద్రబాబు శంకుస్థాపన.. జగన్ నిలుపుదల

నదుల అనుసంధానం సాగర్ కుడికాల్వ వరకు గోదావరి జలాలను తరలించాలని గత టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. గోదావరి జలాలను బొల్లాపల్లి జలాశయంలో నిల్వ చేసి అక్కడి నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించేందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ పనులను మూడు దశల్లో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించగా ఎత్తిపోతల పథకానికి నకరికల్లు వద్ద 2018లో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. గోదావరి జలాలు 73 టీఎంసీలు మళ్లించి జవహర్ కుడికాల్వ ఆయకట్టుకు నీరు అందించాలన్నది ప్రధాన ఉద్దేశం. రూ.6020 కోట్ల వ్యయం అంచనాతో పనులు ప్రారంభించగా అప్పట్లో రూ.465 కోట్ల పనులు పూర్తయ్యాయి. వైసీపీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఎత్తిపోతల పథకం పనులను పూర్తిగా నిలిపివేయించారు. దీంతో ఆయా పనులకు సంబంధించిన సామగ్రి ధరణికోట వద్ద వృథాగా పడి ఉన్నాయి.

భూసేకరణకు ప్రతిపాదనలు

నదుల అనుసంధానంలో భాగంగా తొలుత ప్రకాశం బ్యారేజీ ఎగువన మూడు పంపుహౌస్‌లు నిర్మించడంతో పాటు ఆరు వరుసల్లో 4.57 కిమీ మేర పైపులు ఏర్పాటు చేసి నీటిని మళ్లించాల్సి ఉంది. అక్కడి నుంచి 40 కిమీ పైగా కాల్వ తవ్వాలి. మూడు సబ్‌స్టేషన్లు నిర్మించాలి. ఈ ప్యాకేజీలో రూ.1,815.39 కోట్లు ఖర్చు చేయాలి. రెండో ప్యాకేజీలో రెండు పంపుహౌస్‌లు నిర్మించాలి. 5.65 కిమీ మేర ఆరు వరుసల్లో పైపులు ఏర్పాటు చేయాలి. 15.95 కిలోమీటర్లు కాల్వ తవ్వాలి. రెండు సబ్‌స్టేషన్లు నిర్మించాలి. ఈ ప్యాకేజీలో రూ.550 కోట్ల విలువైన పనులు పూర్తి చేశారు. రూ.2,105.82 కోట్ల విలువైన పనులు చేయాలి. రెండు ప్యాకేజీలకు సంబంధించి సుమారు 466 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించాలని ప్రభుత్వం పల్నాడు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియ రానున్న 15 రోజుల్లో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. భూసేకరణకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి కలెక్టరేట్ నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి.

జలహారతి.. ఇలా

గోదావరి నీటిని అమరావతి మండలం వైకుంఠపురం వద్ద కృష్ణానది నుంచి 66.59 కిలోమీటర్ల పైపులైన్ నిర్మించి సాగర్ కాల్వ 80వ మైలు వద్దకు తరలించేలా పథకాన్ని రూపొందించారు. 56.50 కిలోమీటర్లు గురుత్వాకర్షణ ద్వారా నీటిని తరలిస్తారు. 10.09 కిలోమీటర్లు ఎత్తిపోతల ద్వారా కుడి కాల్వవకు తరలిస్తారు. మొత్తం 20 పంపుల ద్వారా 148.68 మీటర్ల ఎత్తుకు 10.09 కిలోమీటర్ల మేర నీటిని ఎత్తిపోయాల్సి ఉంటుంది. ఆయకట్టుకు 73 టీఎంసీల నీటిని సరఫరా చేసే సామర్థ్యంతో ఎత్తిపోతల పథకాన్ని గతంలో రూపొందించారు. ఈ పనుల కోసం 466 ఎకరాల భూమి అవసరమవుతుందని అంచనా వేశారు. ఇందుకు సంబంధించిన సర్వే కూడా పూర్తి అయ్యింది. అమరావతి, క్రోసూరు, రాజుపాలెం మండలాల్లో మీదగా నకరికల్లు మండలంలోని సాగర్ కుడి ప్రధాన కాల్వలో నీటిని కలుపుతారు. ఆయా మండలాల పరిధిలో భూసేకరణకు రూ.1,044 కోట్లు వ్యయం అవుతుందని అంచనా.

చీర్స్@ రూ.9.93 కోట్లు

1 ఖుషీగా నూతన సంవత్సర వేడుకలు
1 డిసెంబరు 31న రికార్డు స్థాయిలో అమ్మకాలు
1 పర్మిట్ల అనుమతితో విచ్చలవిడిగా విక్రయాలు



గుంటూరు కార్పొరేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): హ్యాపీ న్యూ ఇయర్.. హ్యాపీ న్యూ ఇయర్.. అంటూ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ.. 2024కు వీడ్కోలు పలుకుతూ మందు బాబులు వేడుకలు చేసుకున్నారు. డిసెంబరు 31 రాత్రి మందుబాబులు సంబురాల్లో మునిగితేలారు. చీర్స్ చెప్పుకుంటూ మంగళవారం ఒక్క రోజే రూ.9.93 కోట్ల మద్యం తాగేశారు. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం ఏరులై పారింది. పర్మిట్ల ముసుగులో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్క రోజే రికార్డు స్థాయిలో రూ9.93 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. గుంటూరు నగరంతో పాటు మంగళగిరి, తాడేపల్లి, తెనాలి, రేపల్లె, బాపట్ల, పొన్నూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల మున్సిపల్ కేంద్రాలతో పాటు పెదకాకాని, భట్టిప్రోలు, అమ రావతి, చేబ్రోలు తదితర మేజర్ పంచాయతీలు, పలు మండల కేంద్రాల్లో కూడా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు భారీస్థాయిలో జరుపుకున్నారు. మిగిలిన వారికి భిన్నంగా మందుబాబులు గ్లాసుల గలగలలతో సందడి చేశారు. దీంతో ఎక్సైజ్ ఖజానా కాసులతో నిండిపోయింది. 2023 డిసెంబరు 31న రూ.9.21 కోట్ల అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది రూ.9.93 కోట్ల అమ్మకాలు జరిగాయి.

పర్మిట్లతో మందు.. చిందు

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎక్సైజ్‌శాఖ ప్రత్యేకంగా అనుమతి ఇచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఐదు చోట్ల మద్యం అమ్మకాలకు పర్మిట్ల పేరుతో అనుమతి ఇచ్చింది. పర్మిట్ అనుమతించిన ప్రాంతంలో ప్రవేశానికి రూ.500 చొప్పున వసూలు చేశారు. అక్కడ వీఐపీ సౌకర్యాలు కూడా ఉండటంతో మందుబాబులు పోటెత్తారు. రూ.20,000 చెల్లించిన వారికి సకల సౌకర్యాలు కల్పించారు. వాస్తవంగా పర్మిట్ అంటే నాలుగోడల మధ్య ఒక రూమ్‌లో మద్యం తాగేందుకు అనుమతి అని అర్థం. కానీ అందుకు భిన్నంగా పరిమిట్ల రూముల ముసుగులో ఆరు బయటే సకల సౌకర్యాలతో బార్లను మరిపించేలా ఏర్పాటు చేశా రు. ఇక్కడకు కొందరు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. పాశ్చాత్య దేశాల సంస్కృతిని మరిపించేలా ఇక్కడ వాతావరణం నెలకొంది.

నవోత్సాహం

1 అంతటా సందడే సందడి

బాపట్ల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మంగళవారం అర్ధరాత్రి ప్రారంభమైన నూతన సంవత్సర వేడుకలు బుధవారం వరకు కోలాహలంగా జరిగాయి. యువత కేరింతలతో అర్ధరాత్రి సందడి చేయగా.. మహిళలు ముంగిళ్లను రంగవల్లులతో తీర్చి దిద్దారు. భక్తులు ఆలయాలు, చర్చిలకు పోటెత్తారు. చర్చిలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. నేతలు, అధికారుల ఇళ్లు, కార్యాలయాల వద్ద నూతన సంవత్సరం సందడి నెలకుంది. వారికి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ఉద్యోగులు, వివిధ వర్గాల వారు బారులు తీరారు. వివిధ విద్యా సంస్థల్లో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, యువకులు కేక్‌లు పంచుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.


పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్


బాపట్ల: కూటమి నాయకులతో కలిసి నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ


కొల్లూరు: నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

కృష్ణమ్మ గుండె కోతపడిపోతోంది. వరదొస్తే వందల ఎకరాలు నదిలో కలసిపోతున్నాయి. వరద వచ్చిన ప్రతిసారీ నదీ తీరంలోని పంటలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఖరీదైన వాణిజ్య పంటలు పండే భూములు కృష్ణార్పణమయిపోతుంటే, మానవ తప్పిదాన్ని సరిదిద్దే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం అసలు ఆ దిశగా ఆలోచించిందేలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కృష్ణా తీరంలోని రైతులకు ఆశలు చిగురించాయి. నది ఒడ్డు కోతకు అడ్డుకట్ట వేయటానికి అవసరమైన గ్రాయిన్స్(నీటి ప్రవాహాన్ని మళ్లించే అడ్డుగోడలు) నిర్మాణం చేపడితే చాలావరకు కోతను నియంత్రించవచ్చు.

ఈపూరు-గాజుల్లంక మధ్య కృష్ణానది ఎడమ ఏటిగట్టు కోతకుగురై నదిలో కలసిపోయినచిత్రం



కృష్ణమ్మ గట్టు రైతన్నకు గుండె కోత

u వరదలకు ప్రకాశం బ్యారేజి దిగువున భారీ కోత u నదిలో కలిసిపోతున్న వందల ఎకరాల భూమి u ఇసుక విచ్చలవిడి తవ్వకాలూ ఒక కారణమే u వైసీపీ సర్కారు పాలనలో పూర్తి నిర్లక్ష్యం u కూటమి ప్రభుత్వంలోనయినా సాకారమయ్యేనా!

తెనాలి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇటు గుం టూరు, అటు కృష్ణా జిల్లాలకు సంబంధించి రెండువైపులా 8 చోట్ల గ్రాయిన్స్ నిర్మించేందుకు ఒక్కొక్కదానికి రూ. 40 లక్షల చొప్పున రూ. 3.2 కోట్లు మంజూరుచేసింది. తర్వాత వచ్చిన వైసీపీ సర్కారు అసలు దీనిని పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లలో వచ్చిన భారీ వరదలకే ప్రకాశం బ్యారేజి దిగువున తాడేపల్లి నుంచి రేపల్లె మండలం లంకెవానిదిబ్బ మధ్య సుమారు 400 ఎకరాల వరకు కోత కారణంగా నదిలో కలసిపోయిందంటే ఎంత నష్టం వాటిల్లిందో అర్థమవుతుంది. అయితే ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రావటంతో ఈ ప్రాంత వాసుల్లో ఆశలు చిగురించాయి. వీటితోపాటే మూడు చోట్ల చెక్ డ్యామ్‌ల నిర్మాణం కూడా జరిగిపోతుందన్న ఆశతో ఉన్నారు. ఇవే జరిగితే నది ఒడ్డు కోత పడకపోగా, ఉన్న భూ ముల్లో సిరులు పండే పరిస్థితి ఉంది. దీంతో రైతులు అత్యవసర పనుల కింద ముందు నదిలో గ్రాయిన్స్ నిర్మించాలని కోరుతున్నారు.

విచ్చలవిడి ఇసుక తవ్వకాలతోనే ప్రవాహం దిశమారి...

వైసీపీ సర్కారు వచ్చాక కృష్ణా నదిని తూట్లుపొడిచేసి ఇసుక రేణువు కనిపించనంతగా ఇసుక గుంతలు పెట్టిమరీ తవ్వేశారు. నది ఒడ్డున గుంతలుపెట్టి ఇష్టానుసారం ఇసుక తవ్వేయటంతో నదికి నీరు వచ్చినప్పుడు దాని ప్రవాహం దిశమారుతుంది. నిబంధనల ప్రకారం అయితే ప్రవాహానికి దగ్గర్లో ఇసుక తవ్వకాలు నేరం. నీరు బయటకు వచ్చేలా కూడా ఇసుక తవ్వటానికి వీలులేదు. ఇవేమీ ఇక్కడ అమలు కాకపోవటంతో నది మొత్తం లోయలను తలపించే గుంతలతో నిండిపోయింది. దీంతో 2019 నుంచి పలుమార్లు కృష్ణా నదికి వరదలు వచ్చాయి. అవన్నీ ఒకెత్తయితే, ఇటీవల భారీగా వచ్చిన వరద నది ఒడ్డును బలహీనపరిచింది. వరద ఉధృతంగా వచ్చినప్పుడు ప్రవాహ వేగానికి ఒడ్డు కోతకు గురయితే, వరద తగ్గుముఖం పట్టాక ఒడ్డు నానిపోయి ఉండటంతో నీటి ప్రవాహం తగ్గుతున్న కొద్దీ ఒడ్డు మట్టి పెళ్లలు విరిగిపడిపోతుంటాయి. ఈ తరహాలోనే ఈ ఐదేళ్లలో వచ్చిన వరదలకు 400 ఎకరాలకుపైగా ఒడ్డు విరిగిపోయి, చేలన్నీ నదిగా మారిపోయాయి. వైసీపీ సర్కారు రావటానికి ముందు టీడీపీ ప్రభు త్వం 8 గ్రాయిన్స్ నిర్మించటానికి నిధులు మంజూరు చేసి వెళ్లింది. ఆ తర్వాతయినా వాటిని పూర్తి చేసిఉంటే, ఇంతటి నష్టం జరిగేది కాదు.


అరవింద వారధి దగ్గర అప్రోచ్ గల్లంతయ్యేలా కోతపడిపోతున్న ఏటిగట్టు

గ్రాయిన్ అంటే ఏటి గట్టు నుంచి నదిలోకి అడ్డుగా గోడను కొండ రాళ్ల సాయంతో నిర్మిస్తారు. ఇది ఒక చిన్నపాటి కట్టను పోలి ఉంటుంది. నదికి వరద వచ్చినప్పుడు ప్రవాహం నేరుగా ఒడ్డును తాకకుండా ఈ కట్టను తాకి, అక్కడి నుంచి మళ్లీ నదిలోకి ప్రవాహ దిశను మార్చుకుంటుంది. దీని కారణంగా ఎంతటి నీటి ప్రవాహం వచ్చినా ఏటి గట్టుకు ఇబ్బంది ఉండదు.

గత వరదల సమయంలో లంక గ్రామాల్లో పర్యటించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు రైతులకు ధైర్యం చెప్పారు. ఇకపై కోత ఏర్పడకుండా గ్రాయిన్స్ కానీ, విజయవాడ కృష్ణలంక దగ్గర ప్రకాశం బ్యా రేజి నుంచి వారధిపై వరకు నిర్మించినట్టు కాంక్రీట్ గోడల నిర్మాణం జరిగేలా చూస్తామని హామీలిచ్చారుకూడా. వారు చెప్పినట్టే గోడలు కానీ, గ్రాయిన్స్ నిర్మాణం కానీ జరిగితే కృష్ణా తీర గ్రామాలు సురక్షితంగా ఉంటాయి.

గ్రాయిన్స్ నిర్మాణం జరిగితేనే ఏటి గట్టు పదిలం

ఏటి గట్టు సురక్షితంగా ఉండాలంటే గ్రాయిన్స్ నిర్మాణం ఒక్కటే ప్రస్తుత పరిష్కార మార్గం. నదికి ఏటా వచ్చే వరదలు వచ్చినప్పుడల్లా నీటి ప్రవాహం దిశ మార్చుకుంటుంది. అది చాలావరకు సహజసిద్ధంగా జరుగుతుండటం సహజం. దశాబ్ద కాలం క్రితం వరకు ఏటిగట్టు అంచుల వెంట భారీ వృక్షాలను, దడిలా అల్లుకునే పొదలను పెంచారు. తర్వాత ఇసుక తవ్వకాలు విచ్చలవిడికావటంతో సహజసిద్ధంగా మారాల్సిన దిశ, మానవ తప్పిదంతో ఎక్కడపడితే అక్కడ ఏటి గట్టును నాశనం చేసేసింది. నీటి దిశ మారుతున్న పరిస్థితులను గుర్తించి ఆ దిశకు అడ్డుగా గ్రాయిన్ నిర్మించేవారు. మూడు దశాబ్దాల క్రితం చిర్రావూరు, పెదకొండూరు, కొల్లిపర, చిలుమూరు, జువ్వలపాలెం, ప్రాంతాల్లో నదిలోకి గ్రాయిన్స్ నిర్మించారు. ఆ తర్వాత ప్రవాహం దిశ మారుతున్నా, నిర్మాణాలు మాత్రం జగరలేదు. గత ఐదేళ్లలో అయితే మరింత కోత పెరిగిపోయింది. తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మండలాలలోని ప్రాతూరు, చిర్రావూరు, పెదకొండూరు మధ్య చాలా భూమి విరిగిపడింది. చిర్రావూరు దగ్గర నదిలోని దిబ్బలుకూడా నదిలో విరిగిపడిపోయి కలసిపోయాయి. కొల్లిపర, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో అయితే పెద్ద కోతే ఏర్పడింది. నది మధ్యలో కొల్లిపర, కొల్లూరు మండలాలకు చెందిన గ్రామాలే కాకుండా, కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలానికి చెందిన గ్రామాలు కూడా ఉన్నాయి. దిబ్బ మొదట కొల్లిపర మండలానికి చెందిన కొత్తూరులంక ఉంది. ఇక్కడ భారీ కోత ఏర్పడిపోయింది. మరో నాలుగు పర్యాయాలు వరద భారీ స్థాయిలో వస్తే ఊళ్లు కనిపించకుండాపోయే ప్రమాదకర పరిస్థితి కూడా ఉంది.

చేనేతకు.. చేయూతేది?

● కునారిల్లుతున్న మగ్గం
● మాటలకే పరిమితమయిన హామీలు

చీరాల, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మగ్గం పని కునారిల్లుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా నేతన్నకు నామమాత్రంగా కూడా చేయూత అందలేదని ఆ రంగ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల హామీల ను అమలుచేయాలని వారు కోరుతున్నారు. జిల్లాలో 16 మండలాల్లో 18,138 మంది చేనేత కార్మికులు ఉన్నారు. అందులో సహకార రంగం లో 1968మంది, సహకారేతర రంగంలో 14,670మంది, ఇతరత్రా 1500మంది ఉన్నారు. వేటపాలెం, చీరాల, సంతమాగులూ రు, మార్టూరు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, రేపల్లె ప్రాంతంలో అత్యధికంగా చేనేత కార్మికులు ఉ న్నారు. చీరాలను చేనేతల ఖిల్లాగా పిలుస్తారు. ప్రస్తుతం చేనేతరంగం సంక్షోభంలో కూరుకుపోతోంది. మరమగ్గాల వస్త్రాలు చేనేతవస్త్రాలు గా చెలామణీ కావడం ప్రధాన కారణం. దీంతో పాటు ప్రభుత్వపరంగా అందాల్సిన ప్రోత్సాహకాలు అందకపోవడం మరో కారణం. కూటమి ప్రభుత్వం నేతన్నలకు ఇచ్చిన హామీలను అమ లు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తుందని చేనేత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వహయాంలో నేతన్ననేస్తం పేరుతో ఏ డాదికి రూ.24వేలు ఇచ్చేవారు. అంతకన్నా మి న్నగా గతంలో టీడీపీ హయాంలో అమలు చేసిన అన్ని పథకాలను పునరుద్ధరిస్తామని కూటమి నేత లు చెప్పారు. 200 యూనిట్లు లోపు కరెంట్ వినియోగించే వారికి ఉచితవిద్యుత్ ఇస్తామన్నారు. త్రిఫ్ట్ ఫండ్, హెల్త్ ఇన్సూరెన్స్ తదితరాలను అందిస్తామన్నారు. జీఎస్టీ నుంచి మినహాయిం పు కల్పిస్తామన్నారు. వీటిని వెంటనే అమలు చేయాలని నేతన్నలు కోరుతున్నారు.

చేనేతకు మరమగ్గాల దెబ్బ

మరమగ్గాలపై తయారైన వస్త్రాలు చేనేత వస్త్రాలుగా చెలామణీ అవుతున్నాయి. ఇది చే నేతరంగాన్ని నిర్వీర్యం చేస్తోంది. ఈ నేపథ్యం లో కొత్తవారు మగ్గం పని చేసేందుకు సుముఖత చూపడం లేదు. రంగులు, రసాయనాలు, నూలు ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయి. అందుకనుగుణంగా నేతన్నలు తయారుచేసిన వస్త్రాల ధరలను పెంచి విక్రయించలేకపోతున్నామని తయారీదారులు వాపోతున్నారు.

అందని సహకారం

జిల్లాలో 71 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. అందులో 33 మాత్రమే పని చేస్తున్నాయి. వాటిలో కూడా పూర్తిస్థాయిలో పని భద్రత ఉండడం లేదు. త్రిఫ్ట్ ఫండ్‌కు కార్మికుడి వాటా 8శాతం చెల్లించాలి. దానికి ప్రభుత్వం 16శాతం అదనంగా కలిపి త్రిఫ్ట్ ఫండ్ పేరుతో కార్మికులకు అందిస్తుంది. అయితే చాలా సంఘాలు త్రిఫ్ట్ ఫండ్‌ను చెల్లించడం లేదు. తయారైన వస్త్రాల కొనుగోళ్లు యుద్ధ ప్రాతిపదికన జరగక, సరైన సహకారం అందడం లేదని నేత కార్మికులు ఆరోపిస్తున్నారు.

అభివృద్ధికి అన్ని విధాలా కృషి

చేనేత పరిశ్రమ అభివృద్ధికి అన్ని విధాలా చర్యలు చేపడుతున్నాం. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలపై అవగాహన కల్పిస్తున్నాం. క్లస్టర్లను సద్వినియోగం చేసుకునేందుకు ప్రోత్సహిస్తున్నాం. చేనేతపార్కు ఏర్పాటు, ఇతర అంశాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలు, ప్రతిపాదనలు సమర్పిస్తున్నాం.

- నాగమల్లేశ్వరరావు, ఏడీ, హ్యాండ్లూమ్స్, చీరాల



రేపు అద్దంకిలో 'ఆంధ్రజ్యోతి' ముగ్గుల పోటీలు

అద్దంకి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్‌వారి పర్‌ఫెక్ట్.. ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) ఆధ్వర్యంలో, అద్దంకిలో రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ సౌజన్యంతో శుక్రవారం జరగనున్నాయి. అద్దంకిలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఉదయం 9 గంటలకు ముగ్గుల పోటీలు ప్రారంభం కానున్నాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి, బాపట్ల, ప్రకాశం జిల్లాల నుంచి మహిళలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండవ బహుమతిగా రూ.6వేలు, 3వ బహుమతిగా రూ.4వేలు అందజేయనున్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు పార్టిసిపేషన్ గిఫ్టును అందజేయనున్నారు.

మార్కెట్ కమిటీల పదవులు కొలిక్కి

- కూటమి ప్రభుత్వం వచ్చాక వాటికి రిజర్వేషన్‌లు ఖరారు
- అద్దంకి ఎస్సీ మహిళకు, సంతమాగులూరు జనరల్‌కు కేటాయింపు
- నిరాశలో పోటీదారులు

అద్దంకి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి నియోజకవర్గంలో రెండు మార్కెట్ కమిటీలు ఉన్నాయి. అద్దంకి మార్కెట్ కమిటీ పరిధిలో అద్దంకి, కొరిశపాడు, జె.పంగులూరు మండలాలు, సంతమాగులూరు మార్కెట్ కమిటీ పరిధిలో సంతమాగులూరు, బల్లికురవ మండలాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవుల భర్తీ ప్రారంభించి మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్‌లు ప్రకటించారు. అద్దంకి మార్కెట్ కమిటీ ఎస్సీ మహిళ, సంతమాగులూరు మార్కెట్ కమిటీ జనరల్‌కు కేటాయించారు. ఈనేపథ్యంలో అద్దంకి మార్కెట్ కమిటీకి గతంలో పోటీ పడ్డ పలువురు నేతలు ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో



అద్దంకి మార్కెట్ కమిటీ కార్యాలయం

ఒకింత నిరాశకు గురయ్యారు. అద్దంకి ఏఎంసీ చైర్‌పర్సన్‌గా కొరిశపాడు మండలంలోని ఎస్సీ సామాజికవర్గానికి ఇవ్వనున్నారు. సంతమాగులూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సంతమాగులూరు మండలంలోని కమ్మ సామాజికవర్గం నేత పేరు దాదాపు ఖరారు అయినట్లు తెలుస్తుంది. ఇక వైస్ చైర్మన్‌ల విషయంలో అద్దంకి, సంతమాగులూరు మార్కెట్ కమిటీలలో ఒకటి కాపు సామాజికవర్గానికి, మరొకటి బీసీ నేతల పేర్లపై కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఆశావాహులను పిలిపించి మాట్లాడి తుది జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఒక సభ్యుల పేర్లపై కూడా కసరత్తు ప్రారంభించారు. మండలాలు, సామాజిక వర్గాల వారీగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

సొసైటీలకు త్రీమెన్ కమిటీల పేర్లపై కూడా కసరత్తు

సొసైటీలకు కూడా త్రీమెన్ కమిటీలను నియమించనుండడంతో ఇప్పటికే కసరత్తు ప్రారంభించి జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఆయా సొసైటీల పరిధిలోని గ్రామాల నేతలతో చర్చించి త్రీమెన్ కమిటీ సభ్యులను జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. దీంతో పలువురు కూటమి నేతలకు నామినేటెడ్ పదవులు దక్కనున్నాయి.



వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

అద్దంకిటౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతన సంవత్సరం సందర్భంగా ఏపీటీఎఫ్ అద్దంకి మండల శాఖ ఆధ్వర్యంలో శింగరకొండలోని వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర ఏపీటీఎఫ్ మాజీ కౌన్సిలర్ మలాది శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో 40 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసినట్లు సభ్యులు మలాది నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జి.శ్రీనివాసరావు, రాఘవయ్య శ్రీహరి పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీకొని ఒకరి మృతి, మరొకరికి గాయాలు

అద్దంకి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : రెండు మోటార్ సైకిళ్ల ఎదురెదురు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. అద్దంకి పట్టణంలోని గరటయ్య కాలనీకి చెందిన బిక్కి అజయ్ (41) నాగులపాడు సమీపంలోని జగనన్న కాలనీ నుంచి అద్దంకి, మండలంలోని నాగులపాడుకు చెందిన అడుసుమల్లి బాపయ్యచౌదరి అద్దంకి నుంచి నాగులపాడుకు మోటార్ సైకిళ్లపై వెళ్తూ మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత 1-30 గంటల సమయంలో నాగులపాడు రోడ్డులోని శ్మశానం సమీపంలో ఎదురెదురు ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, 108లో అద్దంకి వైద్యశాలకు తరలిస్తుండగా అజయ్ మృతి చెందారు. తీవ్ర గాయాలైన బాపయ్యచౌదరిని ఒంగోలులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐదో రోజూ కొనసాగిన గాలింపు

అద్దంకి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : గుండ్లకమ్మ నదిలో గల్లంతైన కొల్లూరి హనుమాయమ్మ జాడ దొరకలేదు. మండలంలోని తిమ్మాయపాలెంకు చెందిన కొల్లూరి హనుమాయమ్మ శనివారం రాత్రి గుండ్లకమ్మ నదిలో బ్రిడ్జి పై నుంచి దూకినట్లు సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు అప్పటి నుంచి వెతుకుతున్నారు. పోలీస్, అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో గుండ్లకమ్మ నదిలో 5వ రోజు బుధవారం కూడా గాలింపు చేపట్టినప్పటికీ కనిపించలేదు.

ఇంకొల్లులో ట్రాక్టర్ అపహరణ

ఇంకొల్లు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లుకు చెందిన కొడాలి కృష్ణప్రసాద్ పావులూరు రోడ్డులోని తన కొష్టం వద్ద ఉంచిన ట్రాక్టర్ అపహరణకు గురైందని బుధవారం స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. 31వ తేదీ ఉదయం కొష్టం ముందు ఉంచగా, బుధవారం ఉదయం 6 గంటలకు చూడగా ట్రాక్టర్ కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం



చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎస్ఐ చంద్రశేఖర్, వీఆర్వో సోమయ్య

ఈపూరుపాలెం(చీరాల టౌన్), జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చీరాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే చెక్‌పోస్ట్ పాయింట్‌లను ఏర్పాటు చేశారు. ఈక్రమంలో బోయినవారిపాలెంలో ఏర్పాటు చేసిన పాయింట్‌ను ఈపూరుపాలెం ఎస్సై చంద్రశేఖర్ పరిశీలించారు. విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ఇసుక అక్రమ రవాణాకు యత్నిస్తే కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఎస్సై వెంట వీఆర్వో సోమయ్య, స్టేషన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

బల్లికురవ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : బల్లికురవ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ శ్రీలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కె.కుసుమకుమారి తెలిపారు. సమావేశంలో గత మూడు మాసాల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తామని, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

ఎడ్ల పందేలు నిర్వహించడం అభినందనీయం

ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : సంప్రదాయబద్ధంగా ఎడ్ల పందేలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. మండల పరిధిలోని ఈపురుపాలెం పంచాయతీ బోయినవారిపాలెంలో బుధవారం రాష్ట్ర స్థాయి పోలురాధా ఎడ్ల పందేలను నిర్వహించారు. ఎమ్మెల్యే కొండయ్య, ఆయన సతీమణి బాలకొండమ్మ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయదారుల మనోభావాలకు అనుగుణంగా ఎడ్ల పందేలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీలలో గెలుపు ఓటములను స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. రైతులకు ఎడ్లతో ఉన్న అవినాభావ సంబంధాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యువనేత మద్దులూరి అమర్‌నాథ్, నాయకులు,



ఎమ్మెల్యే కొండయ్య దంపతులను సన్మానిస్తున్న ఎడ్ల పందేల నిర్వాహకులు

కార్యకర్తలు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎడ్ల పెంపకందార్లు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

టీడీపీ కార్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడులకను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొండయ్యను కలసి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు తదితరులు పోటీ పడ్డారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కొండయ్య కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, మెప్మా, వెలుగు తదితర విభాగాలకు చెందిన వారు ఎమ్మెల్యే కొండయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎమ్మెల్యే ఏలూరి ఉన్నతస్థాయికి ఎదగాలని నేతల ఆకాంక్ష

మార్టూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : సేవలో ప్రజాభిమానాన్ని పొందుతూ రాజకీయంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఉన్నత స్థాయికి ఎదగాలని శ్రీవిఘ్నేశ్వర కూరగాయల వర్తక సంఘం అధ్యక్షుడు గుడిపల్లి సాంబశివరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పచ్చిమిర్చి కూరగాయల మార్కెట్‌లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేస్తూ కూరగాయల వర్తక సంఘం కమిటీ సభ్యులు ఏలూరి ముఖచిత్రంతో



మార్టూరులో కేక్ కట్ చేస్తున్న సాంబశివరావు, భిక్షాలకాలనీ చర్చిలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు అనిల్‌కుమార్, పాస్టర్ యోహాను, రాజుబంగారుపాలెంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, పొలిమేర ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న భక్తులు, పర్చూరు బొమ్మల సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

తెలుగుదేశం పార్టీ గుర్తులతో కూడిన భారీ కేక్‌ను కట్ చేశారు. అధ్యక్షుడు సాంబశివరావు, ఉపాధ్యక్షుడు పాలెపు శ్రీనివాసరావుతో పాటు కమిటీ సభ్యులు ఏలూరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బొప్పూడి సంజీవరాయుడు, కన్నెగంటి శ్రీనివాసరావు, అడకా లక్ష్మీనారాయణ, ఉప్పలపాటి సురేష్ రాజు, తిరగాబత్తిన రమేష్, కాలేషావలి, గొట్టిపాటి వెంకట్రావు, అరుణ్ కుమార్, అచ్యుత శంకర్ పాల్గొన్నారు.

బల్లికురవ : నూతన సంవత్సర వేడుకలు బుధవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామాలలో ప్రజలు నూతనవస్త్రాలు ధరించి ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కుసుమకుమారిని, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవినాయక్‌ను ఉద్యోగులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలానే పలు గ్రామాలకు చెందిన టీడీపీ నేతలు చిలకలూరిపేట వెళ్లి యువనేత గొట్టిపాటి కమల్ కిషోర్ బాబీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పంగులూరు : మండలంలో బుధవారం నూతన సంవత్సర వేడుక ఘనంగా నిర్వహించారు. 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసిన వేసిన ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శాఖాధిపతులతో పాటు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సందడి చేశారు. ఎంపీడీవో, రెవెన్యూ, విద్యావనరుల కేంద్రాల వద్ద శాఖాధిపతులకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పండ్లు, వార్షిక క్యాలెండర్‌లు అందచేశారు.

అద్దంకిటౌన్ : నూతన సంవత్సరాన్ని పురస్కారించుకుని అద్దంకి పట్టణంలోని చర్చిలతో పాటు మండలంలోని గ్రామాలలోని చర్చిలలో మంగళవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం పసుమర్తిపాలెం, కట్టకిందపాలెం, ఎన్‌టిఆర్ నగర్, మొండితోకపాలెం తదితరల కాలనీలోని చర్చిలో ప్రత్యేక ప్రాధనలు నిర్వహించారు.

చీరాలటౌన్ : చీరాల పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్‌లు, బాణసంచాలతో ప్రధాన రహదారులు మార్మోగాయి. అలాగే అర్ధరాత్రి నుండే చర్చిలలో క్రైస్తవులు ప్రార్థనలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ ఎండి మొయిన్ ఆధ్వర్యంలో సీఐలు శ్రీనివాసరావు, నాగభూషణం సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.

బాపట్ల ఎంపీకి బధిరుల శుభాకాంక్షలు

అద్దంకిటౌన్ : అద్దంకిలోని శ్రీ చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాదను బాపట్లలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు ఆయన అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం, సురేంద్ర పాల్గొన్నారు.

చినగంజాం : నూతన సంవత్సర వేడుకలను మండల పరిధిలోని ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో పూజలు, చర్చిలలో ప్రార్థనలు నిర్వహించారు. రాజుబంగారుపాలెంలో టీడీపీ సీనియర్ నాయకులు కోకి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. సోపిరాల గ్రామ పెద్దలు వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పర్చూరు : బొమ్మల సెంటర్‌లో టీడీపీ సీనియర్ కార్యకర్త సారథ్యంలో కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కారంచేడు మండల పరిధిలోని సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఇంకొల్లు : నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఉదయం నుంచి పావులూరు పొలిమేర ఆంజనేయస్వామి సన్నిధిలో భక్తులు పూజలు చేశారు. ఏడాది అంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ పురోహితులు ఆశ్వీరదించారు. గ్రామాల్లో మంగళవారం అర్ధరాత్రి నుంచే నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.



బల్లికురవ-అద్దంకిరోడ్డులో ఉదయం 9 గంటల సమయంలో కురుస్తున్న మంచు

గ్రామాలపై మంచు దుప్పటి

- ప్రయాణికులకు అవస్థలు
- ఉదయం 9 గంటల వరకు ఇళ్లకే పరిమితమైన ప్రజలు


బల్లికురవ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాలపై బుధవారం మంచు దుప్పటి కప్పేసింది. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి విపరీతమైన మంచు కురిసింది. దీంతో ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు దట్టంగా కురవడంతో ఇళ్లల్లో నుంచి ప్రజలు బయటకు రాలేదు. బల్లికురవ అద్దంకి, సంతమాగులూరు రోడ్లలలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపంచకపోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. ఈ ఏడాదిలో ఇలా ఎప్పుడు మంచు పట్టలేదని ప్రజలు అంటున్నారు. వాహన దారులు తెల్లవారినా లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి కన్పించింది.

ఘనంగా శౌర్య దినోత్సవం

నాగులపాలెం(పర్చూరు), జనవరి 1(ఆంధ్రజ్యోతి) అంబేడ్కర్ మిషన్ ఆధ్వర్యంలో శౌర్య దినోత్సవాన్ని బుధవారం మండలంలోని నాగులపాలెంలో నిర్వహించారు. కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఏఐఎం అధ్యక్షుడు చింతా సురేష్ మాట్లాడుతూ 300 మంది మహర్ రెజిమెంట్ సైన్యం 7000 మంది పీష్వా సైనికులను ఓడించిన సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గేరా మార్కు, కూరాకుల రాజేష్, ఎం.షాలెం, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
గురువారం 2 జనవరి 2025

'సోమశిల'కు 2,800 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



అనంతసాగరం జనవరి 1 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి 2,800 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. డ్యాం సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా 71.887 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దిగువ డెల్టాకు 1,550, కండలేరుకు 800, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువ 350 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.



నెల్లూరు : సాయిబాబా ఆలయంలో భక్తులు



నెల్లూరు : రాజరాజేశ్వరిని దర్శించుకుంటున్న భక్తజనం



బుచ్చిరెడ్డిపాళెం : పెద్ద వెండినందిపై ఆదిదంపతులు



రాపూరు : పెంచలకోనలో స్వామి దర్శనార్థం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

నూతనోత్సాహం!

- ఆంగ్ల సంవత్సరాదికి ఘనస్వాగతం
- ఉత్సాహంగా యువత కేరింతలు
- కిటకిటలాడిన ప్రార్థనా మందిరాలు

నూతన సంవత్సరాది వేడుకలు అంబరాన్ని తాకాయి. మంగళవారం అర్ధరాత్రి తర్వాత 2025కు స్వాగతం పలుకుతూ బాణసంచా కాల్చి, కేకులు కట్ చేశారు. అనంతరం కుటుంబసభ్యులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నగర, పట్టణ, మండల కేంద్రాల్లోని ప్రధాన కూడళ్లలో యువత కేరింతలు కొడుతూ 'హ్యాపీ న్యూయర్' అంటూ ఒకరినొకరు ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఉదయాన్నే దైవదర్శనాల కోసం ఆలయాలు, చర్చిల వద్దకు బారులు తీరారు. వచ్చే రద్దీకి అనుగుణంగా ఆలయాల నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సవర్లకు ప్రత్యేక పూజలు, గ్రామోత్సవాలు జరిగాయి.



నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ఆంగ్ల సంవత్సరాది వేడుకలు బుధవారం అంబరాన్ని అంటాయి. అర్ధరాత్రి తర్వాత కేరింతలతో 'హ్యాపీ న్యూయర్' అంటూ 2025ను ఘనంగా స్వాగతించారు. తెల్లవారుజాము నుంచే జిల్లావ్యాప్తంగా



రాపూరు : పెంచలకోనలో విశేష అలంకరణలో పెంచలస్వామి

అన్ని దేవాయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు చేసి, మొక్కుబడులు చెల్లిం చుకున్నారు. దైవ నామస్మరణ లతో ఆ పరిసరాలు మారుమో గాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండ,

నెల్లూరు : వైకుంఠనాథుడిగా దేవేరులతో రంగనాథుడు



పెంచలకోన, వేదగిరి నరసింహకొండ, జొన్నవాడ కామాక్షితాయి, వెంగమాంబ పేరంటాలు, కొండబిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, ఆత్మకూరు, కావలి, కందుకూరు, కోవూరు నియోజకవర్గాల్లో ప్రసిద్ధి చెందిన ఆలయాలు, గ్రామ దేవతలను ప్రజలు తరలివెళ్లి దర్శించుకున్నారు. ఇక చర్చిలో క్రైస్తవులు ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేకులు, స్వీట్లు పంచుకొన్నారు. ముస్లింలు కూడా దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతూ ప్రధాన ప్రార్థనలు చేశారు.

- నెల్లూరులోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో విశేష పూలంగిసేవ జరిగింది. ఈ వేడుకను చూసేందుకు తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉదయం, సాయంత్రం విశేషపూజలు జరిగాయి. జిల్లా న్యాయాధికారి యామిని, ఇతర న్యాయాధికారులు దర్శించుకుని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు, ఆలయ మర్యాదలు అందుకున్నారు. జిల్లా సహాయ కమిషనర్, ఈవో కోవూరు జనర్ధాన్‌రెడ్డి పర్యవేక్షణలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. అలాగే, తల్పగిరి రంగనాథస్వామి ఆలయానికి కూడా భక్తులు పోటెత్తారు. మూలస్థానేశ్వరాలయం, శ్రీకృష్ణధర్మరాజులస్వామి ఆలయం, నవాబుపేట మల్లేశ్వరస్వామి ఆలయం, ఉస్మాన్‌సాహెబ్‌పేట రామాలయం, కోదండరామపురం మహాలక్ష్మి ఆలయం, అయ్యప్పగుడి తదితర ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.



- గాంధీబొమ్మ సెంటర్ షిరిడీ సాయిబాబా మందిరం, బాలాజీనగర్ సాయిదర్బార్, చిల్డ్రన్స్‌పార్కు సాయిసదన్‌లో ప్రత్యేక పూలంగిసేవ అలంకారం జరిగాయి. భక్తులు బారులుతీరి సాయిబాబాను దర్శించుకున్నారు. ఇక నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా జిల్లావ్యాప్తంగా అన్ని రకాల వ్యాపారాలు జోరుగా జరిగాయి. హోటళ్లు, వస్త్ర, బంగారం, ఆటోమొబైల్స్, మొబైల్స్ దుకాణాలు కిటకిటలాడాయి. జిల్లాలో పేదలకు అన్నదానాలు, దుప్పట్లు, చీరలు పంపిణీ కార్యక్రమాలు కూడా జోరుగా సాగాయి.





పోలీసుల ప్రత్యేక డ్రైవ్

నెల్లూరు (క్రైం) : నూతన సంత్సర వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు నిరోధించేందుకు ఎస్పీ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం అర్ధరాత్రి జిల్లావ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. నెల్లూరు నగరం, రూరల్, కోవూరు, బుచ్చి, ముత్తుకూరు, ఆత్మకూరు, కావలి, కందుకూరు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. 198 పికెట్స్, 60 స్పెషల్ మొబైల్ పార్టీలతో అన్ని కూడళ్లు, హైవే ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాల్లో వాహనాలు తనిఖీలు చేపట్టారు.



నెల్లూరు : అర్ధరాత్రి తర్వాత రోడ్లపైకి చేరిన యువత

రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి అందరూ పూజలు చేయండి : ఆనం

నెల్లూరు (సాంస్కృతికం) జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి ప్రధాని మోదీతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన కృషి సఫలీకృతం కావడం కోసం ప్రజలందరూ పూజలు చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కుటుంబసభ్యులతో కలిసి ఆయన రంగనాథస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ యువత ఉద్యోగ సాధన మాత్రమే కాకుండా ఉద్యోగాలు కల్పించే స్థితికి ఎదిగేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వివిధ రంగాల పారిశ్రామికవేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానిస్తున్నామన్నారు. అందులో భాగంగానే రామాయపట్నంలో బీపీసీఎల్ ఆధ్వర్యంలో భారీ రిఫైనరీ ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఆ పోర్టు పరిధిలో వివిధ రకాల అనుబంధ పరిశ్రమలతో జిల్లా రూపురేఖలే మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీరు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. దివంగత ప్రధాని మన్మోహన్‌సింగ్ గౌరవార్థం సంతాపదినాలు ప్రకటించడంతో నూతన సంవత్సరానికి ఆడంబరంగా జరుపుకోకపోయినా ప్రజలందరూ ఈ కొత్త సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ముగ్గురమ్మల వైభోగం



గ్రామోత్సవంలో గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మ

అల్లూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : అల్లూరులో గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మల గ్రామోత్సవాలు కనులపండువగా సాగాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి ఉత్సవవర్లను ప్రత్యేక పూలాలంకరణలో ఊరేగించారు. ఈ సందర్భంగా గంగమ్మ ముందు గంగపెట్టెను తీసుకొని యాదవులు వీరతాళ్లను వేశారు. అడుగడుగునా భక్తులు అమ్మవార్ల రథాలకు ముందు ముగ్గులను వేసి ఆహ్వానం పలికారు. గుమ్మడికాయలు, కొబ్బరికాయలతో అమ్మవార్లకు దిష్టితీశారు. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తప్పెట్లు, మంగళవాయిద్యాలు, కోలాటాలు, డిజే సౌండ్స్, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కార్యక్రమాలను నిర్వహించారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కాగా, ఎన్నడూలేని విధంగా ముగ్గురు అమ్మవార్ల ఆలయాల ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిశాయి. ఏటా భక్తజనం అత్యధికమై భక్తుల కరతాళ ధ్వనుల మధ్య అమ్మవార్లను గ్రామోత్సవానికి తరలించారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, పెన్నార్ డెల్టా ప్రాజెక్టు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అమ్మవార్లను దర్శించుకున్నారు.



గంగపెట్టెతో యాదవరాజులు

4 నుంచి ఎన్‌వైకే క్రీడా పోటీలు

నెల్లూరు(విద్య), (ఆంధ్రజ్యోతి) : నెహ్రూ యువ కేంద్రం (ఎన్‌వైకే) ఆధ్వర్యంలో ఈనెల 4వతేదీ నుంచి బ్లాక్ లెవల్ క్రీడాపోటీలు నిర్వహి స్తున్నట్లు ఎన్‌వైకే అధికారి మహేంద్ర రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు, కందుకూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. నెల్లూరు డివిజన్‌కు సంబంధించి 4వ తేదీన నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో, కం దుకూరు డివిజన్‌కు 6వ తేదీన స్థానిక డీఆర్ఆర్ కళాశాలలో పోటీలు నిర్వహి స్తామ న్నారు. వాలీబాల్, 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, ఖోఖో అంశాల్లో జరిగే పోటీలకు 15 నుంచి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కావలి సబ్ రిజిస్ట్రార్‌గా రాధాకృష్ణమూర్తి

- నెల్లూరుకు సుమలతారెడ్డి బదిలీ
- హాట్‌టాపిక్‌గా మారిన వివాదానికి తెరపడినట్టేనా!?



కావలి,జనవరి1(ఆంధ్రజ్యోతి): కావలి రిజిస్ట్రార్‌గా రాధాకృష్ణమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆ పోస్ట్‌పై నెలకొన్న వివాదానికి తెరపడినట్టు అయ్యింది. సార్వత్రిక ఎన్నికలు అనంతరం సాధారణ బదిలీల్లో భాగంగా సుమలతా రెడ్డి కావలికి బదిలీపై వచ్చారు. అయితే ఎమ్మెల్యే సిఫారసు లేకుండానే ఆమె ఉన్న తస్థాయిలో తన పలుకుబడిని ఉపయోగించి వచ్చారనే ప్రచారం నడిచింది. దీనికితోడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బందికి ఆమెకు మధ్య సఖ్యత కుదరలేదు. అలాగే సుమలతారెడ్డి ప్రవర్తనపై ప్రజల్లో కూడా వ్యతిరేకత రావడం, మామూళ్ల కోసం ఒత్తిడి చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయి. వీటన్నిటినీ ఆసరాగా తీసు కుని సుమలతారెడ్డిపై ఎమ్మెల్యే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆమె నెల రోజులపాటు సెలవుపై వెళ్లగా సూపరింటిండెంట్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ఇక ఆమె రారనుకుం టున్న తరుణంటా ఇటీవల సుమలతా రెడ్డి మళ్లీ బాధ్యతలు స్వీకరిం చారు. అయితే అనూహ్యంగా కార్యాలయంలో ఎవరికీ మామూళ్లు ఇవ్వాల్సిన పనిలేదని బోర్డు పెట్టి మళ్లీ ఐదు రోజులు సెలవు పెట్టారు. దీనిపై కార్యాలయ సిబ్బంది మండిపడ్డారు. ఈ నేపథ్యంలో సుమలతా రెడ్డిని నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటకు డిప్యుటేషన్‌పై బదిలీ చేసి, అక్కడున్న రాధాక్రిష్ణమూర్తిని కావలికి పంపారు. కానీ, ఈ ఉత్తర్వులు కూడా అమలులోకి రాకుండా కొన్ని రోజులపాటు కాలయాపన చేశారు. ఎట్టకేలకు బుధవారం బదిలీపై ఆమె వెళుతోందని తెలిసిన సిబ్బంది మంగళవారం సాయంత్రమే కార్యాలయంలో ఉన్న బోర్డును తొలగించారు.

ఒక్కటంటే ఒక్కటీ లేదు!

- ప్రీమియం లిక్కర్ స్టోర్‌లకు ఆదరణ కరవు
- ఒక్క దరఖాస్తు వేయని వ్యాపారులు
- 7వ తేదీ వరకు గడువు పెంపు

నెల్లూరు (క్రైం), జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : నూతన మద్యం పాలసీలో భాగంగా ఏర్పాటు చేయనున్న ప్రీమియం లిక్కర్ స్టోర్‌లకు వ్యాపారుల నుంచి ఆదరణ కరువయ్యింది. రాష్ట్రవ్యాప్తంగా 12 స్టోర్స్‌ను ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఒక స్టోర్ ఏర్పాటుకు అవకాశం కల్పించారు. గత నెల 31వ తేదీ వరకు గడువు విధించి ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. అయితే, ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 7వ తేదీ వరకు గడువును పొడిగించారు.

'ఎలైట్' షాపుల్లా..

వైసీపీ హయాంలో మద్యం దుకాణాలతోపాటు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఎలైట్ దుకాణాలు ఏర్పాటు చేశారు. మందుబాబులే దుకాణాల లోపలికి వెళ్లి నచ్చిన బ్రాండ్‌ను కొనుగోలు చేసేవారు. అదేవిధంగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా ప్రైవేటు వైన్ షాపులతో పాటు ప్రీమియం లిక్కర్ స్టోర్స్‌ను తక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. నెల్లూరులో ఏర్పాటు చేసే స్టోర్‌ను పొందాలనుకునే వ్యాపారులు దరఖాస్తుతో పాటు రూ15 లక్షలు నాన్ రీఫండబుల్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. స్టోర్ లైసెన్సు కాలపరిమితి ఐదేళ్లు. ప్రతి సంవత్సరం ఫీజు రూపేణా రూ.కోటి చెల్లించాల్సి ఉంటుంది. 4వేల చద రపు అడుగులలో స్టోర్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. రూ.400పైగా ఎమ్మార్పీ ఉండే అన్ని రకాల మద్యం బ్రాండ్లను ఇక్కడ విక్రయిస్తారు. మద్యంతో పాటు గ్లాస్‌లు, ఓపెనర్ వంటి సామగ్రిని కూడా అమ్ముకోవచ్చు.

> **గడువు పొడిగించాం**
>
> నెల్లూరులో ప్రీమియర్ లిక్కర్ స్టోర్ ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ గడువును 7వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రభుత్వం పొడగించింది. ఆసక్తి గల వారు apsbcl.ap.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖా స్తులను డౌన్‌లోడ్ చేసుకొని, నాన్‌రీఫండ్ రుసుము రూ.15 లక్షలకు డీడీ తీసుకోవాలి. నిర్ణీత గడువులోపు దరఖాస్తును సమర్పించాలి. పూర్తి వివరాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలి.
>
> - శ్రీనివాసులు నాయుడు, ఎక్సైజ్ అధికారి


నచ్చినట్టు వస్తామంటే కుదరదు!

- ప్రభుత్వ కార్యాలయాలపై ప్రభుత్వం దృష్టి
- ఉద్యోగులు సమయపాలన పాటించేలా చర్యలు
- ప్రతి కార్యాలయంలో బయోమెట్రిక్ యంత్రం
- త్వరలో అమలుకు నిర్ణయం తీసుకునే అవకాశం
- వివరాలు పంపాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు

నెల్లూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది ఎప్పుడు కార్యాలయానికి వస్తారో తెలియదు. వచ్చినా.. ఎప్పటికి వరకు ఉంటారో కూడా అర్థంకాని పరిస్థితి. సాధారణ పాలనలో ఇది ఇబ్బందికరంగా మారింది. చిన్న పనులకు కూడా ప్రజలు పలుమార్లు తిరగాల్సి వస్తోంది. నిర్ణీత పనివేళల్లో కార్యాలయాల్లో ఉండాలని ప్రభుత్వం అనేక మార్లు ఉత్తర్వులు జారీ చేసినా అమలులో సాధ్యపడటం లేదు. ఈ క్రమంలోనే వేలి ముద్ర, ముఖ హాజరు వంటి అనేక ప్రయోగాలు చేసినా ఫలితాలు ఇవ్వలేదు. ఇకపై ప్రభుత్వ కార్యాలయాల్లో బాధ్యత పెంచేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేసేందుకు ప్రయత్నిస్తు న్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన కీలక ఉత్తర్వులు తాజాగా ప్రభుత్వం నుంచి కలెక్టర్‌కు అందాయి. ప్రస్తుతం జిల్లాలో ఏ ఏ కార్యాలయాలు ఉన్నాయి? వాటిల్లో బయోమెట్రిక్ యంత్రాలు ఉన్నాయా!? ఉన్నా ఎన్ని పని చేస్తున్నాయి!? ఆ యంత్రాల నిర్వహణ ఎవరు చూస్తున్నారు..? వంటి వివరాలు త్వరగా పంపాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. దీంతో కలెక్టర్.. అన్ని శాఖలకు సర్క్యులర్ జారీ చేసి వెంటనే వివరాలు అందజేయాలని సూచించారు. ఆ వివరాల ఆధారంగా అవసరం మేరకు కొత్త బయోమెట్రిక్ యంత్రాలను జిల్లాకు పంపే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఆ తర్వాత ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేసే అవకాశం ఉన్నట్లు చర్చించుకుంటున్నారు.

ఇప్పటికే సచివాలయాల్లో అమలు

పాలనలో బాధ్యత పెంచే పనిలో భాగంగా సచివాలయాల్లో బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేశారు. ఇకపై ఉదయం పది గంటలకు, సాయంత్రం ఐదు గంటలకు బయో మెట్రిక్ వేయాల్సి ఉంది. ఒకపూట వేస్తే దానిని ఆబ్సెంట్‌గా పరిగణిస్తారు. ఇప్పటి వరకూ సచివాలయాల్లో ఉద్యోగులు ఎప్పుడు వస్తున్నారు.. ఎప్పుడు వెళుతున్నారో.. తెలిసేది కాదు. కొందరు కార్యాలయానికి రాకుండానే క్యాంపుల పేరుతో బయట తిరుగుతుండేవారు. ప్రజలకు ఇది తీవ్ర అసౌకర్యంగా ఉండేది. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారులు పరిశీలనకు వెళ్లినప్పుడు సచివాలయ సిబ్బంది ముందు గానే ఇళ్లకు వెళ్లిపోతుండటం వెలుగు చూసింది. అయితే ఇప్పుడు బయోమెట్రిక్ హాజరును తప్ప నిసరి చేసి జీతానికి అటాచ్ చేయడంతో చాలా వరకూ మార్పు వచ్చి నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇదే విధానం అన్ని శాఖల్లోనూ ప్రారంభమైతే అక్కడా బాధ్యత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. కాగా జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్‌ను దీనిపై వివరణ కోరగా ఏపీ ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ యంత్రాలు ఉన్నాయి.. అందులో ఎన్ని పనిచేస్తు న్నాయి.. అన్న వివరాలు పంపాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు పేర్కొన్నారు.



మాచవరంలో కలకలం రేపిన ఫ్లెక్సీల చింపివేత



మాచవరంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ఇంటూరి ఫ్లెక్సీలను బ్లేడుతో కోసిన గుర్తుతెలియని వ్యక్తులు

కందుకూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాచవరంలో తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీ చించివేత కలకలం సృష్టించింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఆ గ్రామంలోని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. దీంతో మూడురోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ఆఫ్లెక్సీలను చించివేయగా మంగళవారం తిరిగి ఏర్పాటుచేశారు. అయితే రాత్రికి వాటిని కూడా బ్లేడులు పెట్టి కోసేయటంతో కలకలం రేగింది. మాజీమంత్రి మానుగుంట మహీధర రెడ్డి స్వగ్రామమైన మాచవరంలో గతంలో ఆయన ఉన్న పార్టీకి మినహా ఎవరికీ ఫెక్సీలు వేసే పరిస్థితి ఉండేదికాదు. గత ఎన్నికల్లో ఆయన తటస్థంగా ఉండటంతో టీడీపీ కూటమికి చెప్పుకోదగ్గ రీతిలోనే ఆ గ్రామంలో ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో టీడీపీ కూటమికి పనిచేసిన వారు ఎమ్మెల్యే ఇంటూరికి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటుచేయగా వాటిని గుర్తుతెలియని వ్యక్తులు చించివేయటం చర్చనీయాంశమైంది. కాగా ఫ్లెక్సీలు చించివేతపై వాటిని ఏర్పాటుచేసిన వారు పోలీసులకు ఫిర్యాదుచేశారు.

గుంతలతో నరకం..!



మూడు గ్రామాలకు శాపం

ఆత్మకూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నల్లపరెడ్డి పల్లి రహదారి అడుగడుగునా గోతులు, గుంతలమయమై వాహనదారులు, ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో దీని గురించి పట్టించుకోలేదు. ఆత్మకూరు నుంచి నల్లపరెడ్డి పల్లికి, ఆత్మకూరు నుంచి నల్లపరెడ్డిపల్లి మీదుగా మురగళ్ళ, కనుపూరుపల్లి గ్రామాలకు ఈ రోడ్డు నుంచే వెళ్లాలి. నిత్యం రాకపోకలు జరుగుతుండడంతో రోడ్డు అధ్వానంగా తయారైంది. గతంలో పలుసార్లు ఆర్‌అండ్‌బీ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని వాపోతున్నారు. అత్యవసర సమయాల్లో ఈ రోడ్డున వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని వాపోతున్నారు. అడుగడుగునా గుంతలు ఉండడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని, రాత్రివేళల్లో ఈ రోడ్డున వెళ్లాలంటే గుంతలు ఎక్కడున్నాయో అర్థంకాని పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుంతలమయంగా ఉన్న రోడ్డుకు కనీసం మరమ్మతులైనా చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు కోరుతున్నారు.

అధ్వానంగా ఉన్న నల్లపరెడ్డిపల్లి రోడ్డు

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు

● వీ సాంబశివయ్య, కందుకూరు టౌన్ ఎస్ఐ



కందుకూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కందుకూరు పట్టణంలో ఎక్కడ ఏమి జరిగినా పోలీసులకు తెలిసేలా పూర్తిస్థాయిలో సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేశామని పట్టణ ఎస్ఐ వి సాంబశివయ్య బుధవారం తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కూడా త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.

ఈ ఇంటర్వ్యూ

? పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు పూర్తయిందా

! పట్టణంలో 52 ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాం. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు సహకారంతో దాతలు తోడ్పాటునందించారు.

? 52 కెమెరాలతో పట్టణమంతా కవర్ అవుతుందా.

! పట్టణంలోకి వివిధ మార్గాలలో ఉన్న అన్ని ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్ ప్రధాన సెంటర్లు, నేరస్తుల కదలికలకు అవకాశం ఉండే అన్ని ప్రాంతాలు కవరయ్యేలా ఏర్పాటు చేయించాం.

? ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు.

! వాణిజ్య ప్రాంతాలలో దుకాణదారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించటంతో వాహనాలు రోడ్లపై పెట్టుకోక తప్పటం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. త్వరలో దుకాణదారులతో సమావేశం ఏర్పాటుచేసి తగు చర్యలు చేపడతాం.

మంత్రి నారాయణను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం నెల్లూరులో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు జిల్లా డెయిరీ మాజీఛైర్మన్ చల్లా శ్రీనివాసరావుతో కలిసి నెల్లూరుకు వెళ్లి మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట స్థానిక టీడీపీ నాయకులు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహ్మం, జనిగర్ల నాగరాజు, కల్లూరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కందుకూరుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

లింగసముద్రం, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు మండల టీడీపీ అధ్యక్షుడు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బుధవారం ఉదయం మొగిలిచెర్లకు చెందిన టీడీపీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆర్ఆర్ పాలెం, పెంట్రాల, లింగసముద్రం, ఎర్రాఎడ్డిపాలెం, తిమ్మారెడ్డిపాలెం, వీఆర్ కోట, పెదపవని, చినపవని తదితర గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వాహనాల్లో తరలివెళ్లి ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు పుష్పగుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కండే మాలకొండయ్య, కిలారి కొండయ్య, అడపా రంగయ్య, జంపాల కృష్ణ య్య, గొర్రెపాటి సాంబయ్య, ఎ చిన కొండయ్య, జంపాల శివప్రసాద్, గాలంకి ప్రసాద్, సోంపల్లి మనోహర్, బి కొండప నాయుడు, మద్దెల రామారావు, మక్కెన మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కురుగొండ్లకు టీడీపీ నేతల శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కురుగొండ్ల దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కలువాయి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దంపతులకు బుధవారం కలువాయి మండల టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో పలు గ్రామాలకు చెందిన నాయకులు ఎమ్మెల్యేను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో పీర్ల సోమయ్య యాదవ్, గడ్డం కిషోర్‌రెడ్డి, జగదల్ నాయుడు, హరినాయుడు ఉన్నారు.

రోడ్డు మరమ్మతు పనుల ప్రారంభం

కలువాయి, జనవరి 1(ఆంధ్రజ్యోతి): పొదలకూరు- సోమశిల మెయిన్ రోడ్డుకు కలువాయి సెక్షన్ పరిధిలో మరమ్మతు పనులను రోడ్లు, భవనాల శాఖ అధికారులు బుధవారం ప్రారంభించారు. రూ.50లక్షలతో ఈ పనులు చేపట్టినట్లు ఆర్‌అండ్‌బి ఏఈ అన్వేష్ తెలిపారు. వెంకటరెడ్డిపల్లి సమీపంలో కల్వర్టు, సిమెంటు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలియజేశారు. అలాగే తెలుగురాయపురం నుంచి కలువాయి వరకు రోడ్డుకు రూ.12లక్షలతో మరమ్మతు పనులు చేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పశువులకు వైద్యపరీక్షలు

వింజమూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సంస్థ సినార్డ్ (ఎస్ఎస్ఐఆర్‌డీ) ఆధ్వర్యంలో వింజమూరు మండలంలోని చాకలకొండ గ్రామంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గేదెలకు, మేకలకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. చాకలకొండలోని డాక్టర్ కోటేశ్వరరావు పర్యవేక్షణలో ప్రైవేటు పశువైద్య సహాయకులు ఎం నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ రామాంజనేయులు సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సినార్డ్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ రాజేంద్రప్రసాద్, రమేష్, పాల్గొన్నారు.



ఆత్మకూరు: మంత్రి ఆనంకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ కేతా తదితరులు



కావలి : ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి బొకే అందచేస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మలిశెట్టి

వాడవాడలా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

● యువత కేరింతలు ● భక్తులతో నిండిన ఆలయాలు ● నేతల ఇళ్ల వద్ద కార్యకర్తలు, అభిమానుల సందడి

కావలి, జనవరి1(ఆంధ్రజ్యోతి): పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి ప్రజలు సందడి చేశారు. అనేక చోట్ల కేక్‌లు కట్ చేసి బాణసంచా కాల్చుకుంటూ యువత కేరింతలు కొట్టారు. ఏరియా వైద్యశాల వద్ద అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కట్ చేసి పం పిణీ చేశారు. బుధవారం ఉదయం నుంచి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, కూటమి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు ఆయన నివాసానికి పోటెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎలాంటి తప్పు చేయకుండా ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తానని చెప్పారు. కావలిని కనకపట్నంగా మార్చు తామన్నారు.



ఉదయగిరి శివాలయంలో ప్రత్యేక అలంకరణలో స్వామివారు



శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

● కావలిటౌన్, (ఆంధ్రజ్యోతి) : ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని పట్టణంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ప్రజలు ఆలయాలు, చర్చిలకు వెళ్లి పూజలు చేశారు. గ్రామ దేవత కళుగోళ శాంభవి, శివాలయం, విష్ణాలయం, బృందావనం కాలనీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరి అమ్మవారు, సాయిబాబా ఆలయాల్లో ప్రజలు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. బ్రిడ్జి వద్దనున్న తెలుగు బాప్టిస్టు చర్చి, కచ్చేరిమిట్టలోని తెలుగు బాప్టిస్టు చర్చి, సత్యసువార్తిక మందిరం, చర్చి ఆఫ్ క్రైస్ట్ తదితర మందిరాల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ముసునూరులోని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసంలోని కార్యాలయంలో వైసీపీ శ్రేణులు కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అన్ని విద్యాసంస్థల్లో వేడుకలు జరిగాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్‌నాయుడును ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఘనంగా సత్కరించాయి.

● జలదంకి, (ఆంధ్రజ్యోతి): మండలంలో మంగళవారం అర్ధరాత్రి పలుగ్రామాల్లో యువకులు వీధుల్లో కేరింతలు కొడుతూ ఆంగ్ల సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మండల అధికారులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, రాజకీయపార్టీల నాయకులకు ప్రజలు ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలుఆలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి.

● బిట్రగుంట, (ఆంధ్రజ్యోతి): బోగోలు మండలంలో బుధవారం ఆంగ్ల సంవత్సర వేడుకలు ఆనం దోత్సవాలతో జరుపుకున్నారు. తెల్లవారుజాము నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు తమ పార్టీ నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని కలుసుకుని పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియ చేశారు. తెలుగు తమ్ముళ్లు కొందరు బీద రవిచంద్రను నెల్లూరు పార్టీ కార్యాలయంలో కలసి శుభా కాంక్షలు తెలియచేశారు.

● కలిగిరి, (ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం ఆంగ్ల సంవత్సరాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి 12గంటలకు కేకులు కట్ చేసి హ్యాపీ న్యూఇయర్.. అంటూ యువకులు పట్టణంలో ద్విచక్రవాహనాలపై కేరింతలు కొట్టారు. పలువురు కుటుంబ సభ్యులతో ఆలయాలను సందర్శించారు.

వైసీపీ కార్యాలయంలో..

వైసీపీ నియోజకవర్గ ఇంఛార్జి, కనిగిరి మాజీఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పామూరు రోడ్డులోని తన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకల్లో పాలుపంచుకోగా ఆపార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

● లింగసముద్రం, (ఆంధ్రజ్యోతి) : మండలంలో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● ఆత్మకూరు (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా బుధవారం ఆత్మకూరు లోని దేవాలయాలు, చర్చిలు, మసీదులు భక్తులతో కిటకిట లాడాయి. పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, అలఘనాథస్వామి, కన్యకాపరమేశ్వరి, అభయాంజనేయస్వామి, శివాలయాలు, సాయిబాబా మందిరం, కాశీనాయన ఆశ్రమం భక్తులతో నిండిపోయాయి. స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ జడ్పీచైర్మన్ బి రాఘవేంద్రరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

మంత్రి ఆనంకు పలువురి శుభాకాంక్షలు

రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డికి నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరుకు చెందిన పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, పురప్రముఖులు, టీడీపీ, జనసేన, బిజెపి నేతలు, అభిమానులు పుష్ప గుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ నేతలు, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిజేశారు. ఆర్డీవో బి పావనికి, డీఎస్పీ కె వేణుగోపాల్‌కు, సీఐ జి గంగాధర్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, ఎస్ఐలు షేక్ జిలాని, సాయిప్రసాద్, ఎంపీడీవో పి ఐజాక్‌ప్రవీణ్‌లకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పురప్రముఖులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



వింజమూరు : విద్యార్థులకు విద్యాసామగ్రి అందచేసిన నిర్వాహకులు

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో...

స్థానిక బిసి, ఎస్సీ, ఎస్టీ బాలుర, బాలికల వసతిగృహాల్లో విద్యార్థులు నూతన సంవత్సర సంబ రాలను జరుపుకున్నారు. ఆత్మకూరు బిసి సహాయ సంక్షేమ శాఖ అధికారి శ్రీదేవి నూతన సంవత్సర వేడుకల్లో



సంగంలో కేక్‌కట్ చేస్తున్న తహసీల్దారు సోమ్లా నాయక్

● ఉదయగిరి : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలో పలు ఆలయాలు బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా గండిపాళెం సిద్ధేశ్వరాలయం, గుడినరవ, అప్పసముద్రం, శివాలయాలు, లింగాలదొన క్షేత్రం, కుర్రపల్లిగడ్డ సంగమేశ్వరాలయం, ఉదయగిరి పట్టణంలోని పార్వతీపరమేశ్వరి, సంతానలక్ష్మి ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అలాగే దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో ఉన్న శ్రీవెంగమాంబ పేరంటాలమ్మ ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.

● ఉదయగిరి రూరల్, (ఆంధ్రజ్యోతి): ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు, సందర్శకులు మండలంలోని గండిపాళెం జలాశయ ప్రాంగణానికి చేరుకొని ఉల్లాసంగా కాలం గడిపారు. అక్కడే ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. చిన్నాపెద్దా తేడాలేకుండా ఆలయ ప్రాంగణంతో సహా జలాశయం వద్ద సందడి చేస్తూ ఉల్లాసంగా గడిపారు.

●వరికుంటపాడు (ఉదయగిరి రూరల్), (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్టీ కాలనీలోని హోలీమినిస్ట్రీస్ చర్చిలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని వ్యవస్థాపకులు ప్రేమానందం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావు, రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ ముఖ్యఅతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌యాదవ్, శ్యామ్యూల్ మెమోరియల్ ట్రస్టు చైర్మన్ తాతపూడి రాజశేఖర్, పొద మాధవరావు, నాదిండ్ల రాజేంద్ర, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

● వింజమూరు, (ఆంధ్రజ్యోతి) : స్థానిక శ్రీసుబ్రహ్మణ్యేశ్వర ఎడ్యుకేషనల్ అకాడమీ, నవోదయ కోచింగ్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో ముందుగా నూతన సంవత్సరం కేకును కట్ చేసి ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు పంపిణీ చేశారు. అకాడమీ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు కె రామయ్య, వెలుగోటి చెంచయ్య, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయంలో కార్యకర్తలు తీసుకువచ్చిన భారీ కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

● కందుకూరు, (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను బుధవారం కందుకూరులో ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, అనధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావటంతో ఆయన కార్యాలయం వద్ద కోలాహలం నెలకొంది. కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, సీఐ వెంకటేశ్వ రావుల నేతృత్వంలో కందుకూరు నియోజకవర్గంలోని ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని తహసీల్దార్లు, ఇతర రెవిన్యూ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన వారందరినీ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేరుపేరునా పలకరించి అభినందనలు తెలియజేయటంతో పాటు వారికి భోజన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో జిల్లా డెయిరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, వివిధ మండల పార్టీల అధ్యక్షులు ఉన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం నివాసం వద్ద కూడా నూతన సంవత్సర వేడుకల కోలాహలం నెలకొంది.



సంగం హైవే వద్ద కేక్ కట్ చేస్తున్న సీఐ వేమారెడ్డి

● సంగం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కొం దరు యువకులు మంగళవారం అర్ధరాత్రి హైవే వద్ద సీఐ వేమారెడ్డిచే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సర్కిల్ పరిధిలోని సంగం, చేజర్ల, ఏయస్‌పేట ఎస్ఐలు సీఐ వేమారెడ్డిని సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లానాయక్ కేక్ కట్ చేశారు. ఎంపీడీవో షాలెట్‌కు పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు.

భక్తులతో ఆలయాలు కిటకిట

మండలంలోని ఆలయాలు నూతన సంవత్సరం ప్రారంభం సందర్భగా బుధవారం భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రమైన సంగం శివాలయం, ఆంజనేయస్వామి, సాయిబాబా, రాజరాజేశ్వరాలయాలకు భక్తులు వెళ్లి దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా క్రైస్తవులు చర్చిల్లో అర్ధరాత్రి వరకు ప్రార్థనలు చేశారు. తమ అభిమాన నాయకుని వద్దకు పూలమాల, పండ్లు, శాలువాలతో వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సంతోషంగా గడిపారు. దీంతో రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద కార్యకర్తలతో సందడిగా మార్యాయి.

పాల్గొన్నారు. స్థానిక ఏఎస్‌డబ్ల్యుఓ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.

న్యూస్ బాక్స్

8 నుంచి టాలెంట్ టెస్ట్



కరపత్రం విడుదల చేస్తున్న నేతలు

ఆత్మకూరు జనవరి 1 (ఆంధ్రజ్యోతి) అపస్మా ఆధ్వర్యంలో మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ (ఎంఎంటీఎస్ఈ) పాఠశాల స్థాయిలో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంఎంటీఎస్ఈ కన్వీనర్ రమణారెడ్డి, అపస్మా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈగ భాస్కర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని రెయిన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో బుధవారం అపస్మా నేతలు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించిన అనంతరం, ఈనెల 24న నియోజకవర్గస్థాయిలో, ఫిబ్రవరి 4న జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అపస్మా జిల్లా సెక్రటరీ రామ్మోహన్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు కోటేశ్వరరెడ్డి, సెక్రటరీ మల్లికార్జుననాయుడు, ట్రెజరర్ వెంకటేశ్వరరెడ్డి, గౌరవాధ్యక్షుడు టీసీ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఆర్టీసీ అధికారులు

కావలి, జనవరి1(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపోలో పారిశుధ్య కార్మికులుగా పని చేస్తున్న 40 మందికి ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం దుప్పట్లు, బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్యారేజీలో జరిగిన ఈ కార్యక్రమంలో కండక్టర్ల గ్రూపు సహకారంతో డీఎం శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజరు (ట్రాఫిక్) కల్పన, ఏఈ ఎస్కే ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రవిప్రకాష్, డిపో క్లర్క్ బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా వీటిని అందచేశారు. కార్యక్రమంలో కండక్టర్స్ గ్రూపు అడ్మిన్‌లు హరిప్రసాద్, ఏడీవై గని షేక్ కాలేషా, పీ. సుబ్బారావు,పులిశెట్టి శ్రీనివాసులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో పాల్గొన్న యువత, మహిళలు

కొండాపురం, జనవరి1(ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదులో యువత, మహిళల పాత్ర ఎంతో కీలకమని మాజీ జడ్పీటీసీ దామా మహేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఇప్పటి వరకు మండలంలో 12,300పైగా సభ్యత్వాలు నమోదు జరిగిందన్నారు. సాయిపేట పంచాయతీ మక్కెనవారిపాలెం, ఇస్కపాలెం, వెల్లటూరివారి పాలెం గ్రామాల్లో అత్యధికంగా సభ్యత్వం నమోదు జరిగిందన్నారు.